PMR
BUILDING PLANNER
House Planning, Building permission, HMDA & DTCP Layout Permission
Estimation, Home Loans, Valuations, Construction Drawings

P. Rajesh - 9866334557, 9100900931
polagonirajeshgoud@gmail.com Ragannaguda Bus stop, Near Jawid Habib

నేటి ప్రభాత
# సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com

ప్రచురణ, హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 70 ఎడిటర్ : పాలగోని రాజేష్ పేజిలు : 8, వెల రూ. 4, /- శుక్రవారం - 30 - మే - 2025

## క్షణాల్లో శిథిలాల దిబ్బగా మారిన గ్రామం

స్విస్ ఆల్ప్స్‌లో ఘోర విపత్తు..

హిమానీనదం కూలి గ్రామానికి గ్రామమే కనుమరుగు

ప్రమాదంలో గ్రామంలోని 90 శాతం నిర్మాణాలు ధ్వంసం

ముందస్తు హెచ్చరికలతో 300 మంది సురక్షిత ప్రాంతాలకు తరలింపు

కొండచరియల కింద చిక్కుకుని 64 ఏళ్ల వ్యక్తి గల్లంతు



స్విట్జర్లాండ్: స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో ఘోరమైన మంచు పతనం జరిగింది. బిర్చ్ గ్లేసియర్ కుప్పకూలిన కారణంగా బ్లాటెన్ అనే సుందరమైన ఆల్పైన్ గ్రామం మిగతా..2లో

## మోదీపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు... తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి



పాక్‌తో యుద్ధ విరమణపై ప్రధాని మోదీని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ నాయకుల తీవ్ర ఆగ్రహం

రఫేల్ గురించి మాట్లాడితే పిల్లలు నవ్వుతారని బీజేపీ వ్యాఖ్య

సైన్యాన్ని కించపరచడం కాంగ్రెస్‌కు పరిపాటిగా మారిందన్న కిషన్ రెడ్డి

## సీఏ కావాలనుకుని మంత్రి అయ్యాను: నాదెండ్ల మనోహర్



సీఏ విద్యార్థుల జాతీయ సదస్సులో మంత్రి నాదెండ్ల ప్రసంగం

రాజకీయ నాయకులకు సీఏలు, లాయర్ల అవసరం తప్పనిసరి అని వ్యాఖ్య

త్వరలో ఏపీకి అంతర్జాతీయ కంపెనీలు రాబోతున్నాయన్న మంత్రి

## తెలంగాణ బీజేపీలో మళ్ళీ ముసలం



రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై కవిత వ్యాఖ్యలు నిజమేనన్న రాజాసింగ్

కరీంనగర్ నుంచి తనపై యుద్ధం ప్రకటించారన్న గోషామహల్ ఎమ్మెల్యే

తెలంగాణ బీజేపీలో బయటపడ్డ అంతర్గత పోరు

## ప్రభుత్వ ఉద్యోగుల అలసత్వంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్



- సూర్యాపేటలో మంత్రులు ఉత్తమ్, తుమ్మల పర్యటన
- ప్రభుత్వమే చివరి గింజ వరకు వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టీకరణ
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ

# 'బ్రహ్మోస్' దెబ్బకు పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేదు

- బ్రహ్మోస్ క్షిపణి దెబ్బకు పాక్ విలవిల్లాడింది
- ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం యుద్ధం ఆపమని వేడుకుంది
- పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం
- భారత క్షిపణులు తమ లక్ష్యాలను ఛేదించాయని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకారం
- ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో దాదాపు రూ. 50,000 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రారంభం



ఢిల్లీ: భారత బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత మూడు వారాలకు, నేడు కాన్పూర్‌లో ప్రధాని ఈ వ్యాఖ్యలతో పాకిస్థాన్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో దాదాపు రూ. 50,000 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం మిగతా..2లో



## పూంచ్ బాధితులకు హోం మంత్రి పరామర్శ

బీఎస్ఎఫ్ దెబ్బకు.. పాక్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే!

పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాం

బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉంది

పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాల పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు

శ్రీనగర్: కేంద్ర హోం మంత్రి అమిత్ షా పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండించారు. 'మతపరమైన ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని, పాకిస్తాన్ దాడులకు తెగబడుతోంది. ఇది పిరికితనంతో కూడిన చర్య. పాక్ దాడులలో పలువురు భారత పౌరులు గాయపడ్డారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది. వారికి సంఘీభావం ప్రకటిస్తోంది' అని హోం మంత్రి అమిత్ షా



## బీఆర్ఎస్ తో పొత్తు మాకేం అవసరం..

- ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం చెల్లని రూపాయిగా మారారని ఎద్దేవా
- తెలంగాణ వచ్చాక కేసీఆర్ కుటుంబ ఆస్తులు మాత్రమే పెరిగాయని విమర్శలు

హైదరాబాద్, : బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేసే ప్రయత్నం జరిగిందని, ఇందుకోసం చర్చలు జరిపారని ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు తాజాగా స్పందించారు. బీఆర్ఎస్ కుటుంబ కలహాలలోకి కవిత బీజేపీని లాగుతోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ లో ప్రస్తుతం కవిత చెల్లని రూపాయిగా మారారని విమర్శించారు. మిగతా..2లో

టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, గ్రామస్థాయి నాయకులతో


## సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

మహానాడు అద్భుతంగా జరిగిందన్న ముఖ్యమంత్రి

సక్సెస్ చేసిన నేతలకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపిన చంద్రబాబు

మంత్రులంతా కార్యకర్తల్లా పనిచేసి స్ఫూర్తినిచ్చారని సీఎం కితాబు

జూన్‌లోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని వెల్లడి



చంద్రబాబు మాట్లాడుతూ... మిగతా..2లో

అమరావతి,: కడపలో జరిగిన మహానాడు అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి నాయకులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం

# భాజపాలో భారాస విలీనం వద్దనే గళం వినిపించాల్సి వస్తోంది

- బీఆర్ఎస్ నుంచి బహిష్కరణ, కొత్త పార్టీ అంశాలపై స్పందించిన కవిత
- మద్యం కేసులో నిర్దోషినని కోర్టు కూడా ఇదే చెప్పిందన్న కవిత
- బీజేపీతో కలవడమంటే మద్యం కేసులో నేరం ఒప్పుకున్నట్లేనని వ్యాఖ్య
- పార్టీ తనను బహిష్కరిస్తుందనుకోవడం లేదన్న కవిత



హైదరాబాద్: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తాను పూర్తిగా నిర్దోషినని, న్యాయస్థానం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని, పార్టీని బీజేపీలో విలీనం చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. నేడు మంచిర్యాలలో పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన కవితకు తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ మద్యం మిగతా..2లో



## మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా.. పహల్గాం ఉగ్రదాడిపై ప్రధాని మోదీ

పాట్నా: పహల్గాం నిందితుల్ని మట్టిలో కలిపేస్తానని ఆరోజు మాట ఇచ్చా.. ఇచ్చిన మాట ప్రకారం ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదాల్ని హతమార్చాం' అని ప్రధాని మోదీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోదీ బీహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి బీహార్‌లో పర్యటించిన సమయంలో మీకు హామీ ఇచ్చా.

# మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం

- పారిశ్రామికవేత్తల ద్వారానే సంపద సృష్టి సాధ్యం
- సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేం
- సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుంది
- సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలి
- పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయి



దిల్లీ: సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని.. సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను వివరించారు. సంపద సృష్టిలో మిగతా..2లో

## ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక: పొంగులేటి



హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటి వరకు 2.10లక్షల మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇళ్లు మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యాయని, సుమారు వంద ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. "లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం. మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి. కేటీఆర్ జాబితా ఇవ్వలేదు.. అధికారులనే ఎంపిక చేయమన్నారు. ఐటీడీఏ పరిధిలో చెంచులకు 9,200 ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్మిస్తాం"అని మంత్రి తెలిపారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న జయశంకర్ బడిబాట



ఇబ్రహీంపట్నం(ప్రభాత సూర్య) మే 30: రామోజీ ఫౌండేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగన్ పల్లి పాఠశాల ప్రదాన ఉపాధ్యాయులు నందిత, ఉపాధ్యాయ బృందం, నాగన్ పల్లి గ్రామ పంచాయితీ సెక్రటరీ సంపత్ ,గ్రామ పెద్దలను కలిసి జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల గురించి వివరించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా రామోజీ ఫౌండేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగన్ పల్లి 2024-2510వ తేదీ తరగతి ఫలితాలు ఇబ్రహీంపట్నం మండలంలో ప్రదమ స్థానం రంగారెడ్డి జిల్లాలో మూడో స్థానంలో ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఇంకా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో గ్రామస్తుల సహకారం అవసరం ఉందని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి రవీందర్, చంద్రశేఖర్, శేఖర్,మహేష్,రాము,రాజేష్,రాజ్ కుమార్,నరేందర్, సరిత టీచర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



ఇబ్రహీంపట్నం (ప్రభాత సూర్య) మే 30: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పట్నం శివశంకర్ అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. పదేళ్ల బిఆర్ఎస్ హయంలో ఇబ్రహీంపట్నం నియోజక వర్గం అభివృద్ధి పూర్తిగ కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రంగన్నకు మంత్రి పదవి కేటాయించాలన్నారు. హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్న అభివృద్ధికి మాత్రం ఈ ప్రాంతం ఆమడ దూరంలో ఉందని వాపోయారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం గత పదిహేనేళ్లలో నియోజకవర్గం అభివృద్ధికి పాలకులు చొరవ చూపకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని, అధిష్టానం దీనిని గుర్తించి వెంటనే ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని పట్నం శివ శంకర్ డిమాండ్ చేశారు.


# ఇందిరమ్మ ఇల్లు రాలేదని.. ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

-మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఎం నాయకుల డిమాండ్

-గ్రామపంచాయతీ ముందు ధర్నా

బి కలెక్టర్ ఆదేశాల మేరకు మృతునికి ఇంద్రమ్మ ఇల్లు, ఇంటి స్థలం, పింఛన్ ఇస్తామని అధికారుల హామీ

వార్డు మెంబర్ గా 5 సంవత్సరాలుగా సేవలు





యాచారం (ప్రభాత సూర్య) మే 30:రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, చింతపట్ల గ్రామానికి చెందిన దొడ్డి అశోక్(వ 46) ఇందిరమ్మ ఇల్లు లిస్టులో రాలేదని మనస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం అనంతరం.. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని సిపిఎం నాయకులు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... దొడ్డి అశోక్ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి ఇంటి స్థలం, ఇంద్రమ్మ ఇల్లు, పింఛన్, భార్య రజిని, ముగ్గురు కూతుళ్లు లాహిరి, నికిత, సూక్ష్మ స్వరాజ్, వీరు ముగ్గురు చదువుకుంటున్నారు. భార్యకు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని, పిల్లలకు ఉచితంగా చదివించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు, ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపిరాజు సహకారంతో మృతుని కుటుంబానికి యాచారం ఎండిఓ శైలజ, తాసిల్దార్ అయ్యప్ప ఇంద్రమ్మ ఇల్లు, ఇంటి స్థలం, మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా డి ఈవో తో పై చదువుల కోసం మాట్లాడతానని హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకే చెందాలని అధికారులకు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకూడదని, ప్రభుత్వాలతో కొట్లాడి, పోరాడి సాధించుకోవాలని నేతలు కోరారు.

కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయాం భార్య రజిని, ముగ్గురు కూతుళ్లు శోకసంద్రంలో మునిగిపోయారు. ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం ఇచ్చి ఉంటే మా డాడీ బ్రతికేవాడు. మా డాడీ చావు కారణం ప్రభుత్వమేనని కన్నీళ్ళతో పర్యాంతమై మీడియాతో మాట్లాడారు. మాజీ వార్డ్ మెంబర్ అశోక్ మృతి తీరని లోటు భి ఆర్ఎస్, సిపిఎం నేతలు సంతాపం మాజీ వార్డ్ మెంబర్ దొడ్డి అశోక్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని రమేష్ గౌడ్,



పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, సింగారం వెంకటయ్య, దాసు, లిక్కి నర్సింహారెడ్డి, పెంద్యాల చంద్రయ్య, మాజీ సర్పంచ్ లిక్కి సరిత రంగారెడ్డి, గుండ్ల శేఖర్, జగన్, సిపిఎం శాఖ కార్యదర్శి సిహెచ్ సత్యం, పి వెంకటయ్య, రమేష్, గిరి ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు కొంద్రు శివ, మాదరగొని సుధాకర్, పెంద్యాల శ్రీనివాస్, సూరం పురుషోత్తం రెడ్డి, జీకే వెంకటేష్, లక్ష్మణ్, నేర్లకంటి నరేష్, . వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, సంతాపాన్ని తెలియజేశారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మాకు కేటాయించి మమ్మల్ని ఆదుకోండి



షాద్ నగర్ (ప్రభాత సూర్య) మే 30: గత 40 సంవత్సరాలుగా షాద్ నగర్ పట్టణంలో నివాసం ఉంటున్నాము ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మా జీవితాలు మారడం లేదని షాద్ నగర్ లోని కేశంపేట్ రోడ్డు లో నివసిస్తున్న సిక్కుల కులస్తులు షాద్ నగర్ఎమ్మెల్యే,వీర్ల పల్లి శంకర్ కు తమ బాధ ను వివరించారు. శుక్రవారం 22వ వార్డు మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను కలిసి తమకు షాద్ నగర్ లో ఉండేందుకుగాను కిరాయికి ఇల్లు ఇవ్వడం లేదని, గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. తమకు డబల్ బెడ్ ఇండ్లురూములు కేటాయించి మా పిల్లల భవిష్యత్తు కుభరోసాఇవ్వాలని సిక్కుల కులస్తులుఎమ్మెను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నచోట సౌకర్యాలు మెరుగుపరిచేందుకు ఏడుకోట్లు రూపాయల నిధులు మంజూరు. చేయించామని అన్నారు. మరో నెల రోజుల్లో డబల్ బెడ్ రూం ఇండ్లు నిరుపేదలకు అందుతాయి, అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. అని మాజీ కౌన్సిలర్ తెలిపారు.

### పేదింటి ఆడపడుచుకి పుస్తె మెట్టెలు బహుకరించిన : విష్ణువర్ధన్ రెడ్డి.



షాద్ నగర్ (ప్రభాత సూర్య) మే 30: కేశంపేట్ మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన తండ్రి కీ,శే, సూరమోని సత్యయ్య,సువర్ణ ల కూతురు మౌనిక వివాహాన్ని పురస్కరించుకొని గ్రామ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం పుస్తె మెట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సురమోని శంకర్, నరేందర్ జీ, చిన్నారెడ్డి,కృష్ణారెడ్డి, కటికే ప్రభాకర్, అబ్బి శ్రీను, పాల్గొన్నారు. అమ్మాయి కుటుంబ సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పట్ట పగలు పదిహేను లక్షల చోరీ

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసిపి



కొత్తూరు(నేటి ప్రభాత సూర్య) మే 30: కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ రైల్వే కాలనీలో కొత్తూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్ నివాసంలో శుక్రవారం మధ్యాహ్నం దొంగతనం జరిగినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు ఎవరు లేని తరుణంలో ఇంటిలో నుంచి రూపాయలు 15 లక్షల నగదు అపహరించినట్లు సమాచారం. సంఘటన స్థలంలో శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్, కొత్తూరు సీఐ నరసింహారావు, పరిశీలించి నట్లు సీఐ తెలియజేశారు.

## భారతమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం




షాద్ నగర్ (ప్రభాత సూర్య) మే 30: కేశంపేట్ మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్నేకోట భారతమ్మ గత వారం రోజుల క్రింతం మరణించింది ఈ విషయం తెలుసుకున్న గ్రామ యువ నాయకుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం నిమిత్తం 5000/- రూపాయలు అందించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పాడు. ఈ కార్యక్రమంలో ఉదయ్ గౌడ్ , అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగ వేడుకలలో స్నేహితులు



షాద్ నగర (ప్రభాత సూర్య) మే 30: కేశంపేట్ మండలం పరిధిలోని చింతగుంటపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్నేహితులను బంధువులను సాంప్రదాయపరంగా ఇంటికి పిలిచి శాలువాతో సన్మానించి, బొడ్రాయి పండుగ విశేషాలు కాసేపు మాట్లాడుతూ...



మర్యాదపూర్వకంగా అన్న ప్రసాదం నిర్వహించారు.. అనంతరం బొడ్రాయి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న స్నేహితులు సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ,ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్ ,పల్లె నర్సింగరావు ,సీనియర్ జర్నలిస్టు దర్శన్ గౌడ్ , నాయకులు మేకల వెంకటేష్ ముదిరాజ్, నడికుడి అశోక్ యాదవ్ , శివరాములు యాదవ్, అనిల్ కుమార్ యాదవ్, కొండారెడ్డిపల్లి యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ ,నాగరాజు, మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గంగరాయి చెరువును మాయం చేస్తున్న కబ్జాదారులు

హైడ్రాని లెక్కచేయని అక్రమార్కులు.

ఎఫ్ టి ఎల్ భూముల్లో మట్టి పోస్తున్న కబ్జాదారులు..




తుర్కయంజాల్ (ప్రభాత సూర్య) మే 30:గంగరాయి చెరువు మాయం అవుతోంది. కబ్జాదారులు చెరువును పూడ్చేస్తూ.. కనుమరుగు చేస్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసినా.. హైడ్రా స్పందన కరువైంది. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ గ్రామంలోని గంగరాయి చెరువు ఉంది.. మొత్తం 15.3 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించిన ఈ చెరువులో 3.35 ఎకరాలు ఎఫ్టీఎల్ భూములుగా గుర్తించబడ్డాయి. వాటిపై అక్రమ మట్టిపూడికలు, ఆక్రమణలు బహిరంగంగానే కొనసాగుతున్నాయి. చెరువుని టిప్పర్లు, జెసిబీలతో పూడ్చేస్తుండటాన్ని నిర్లక్ష్యంగా చూస్తున్నారని ఆరోపిస్తున్నారు. హైదరాబాద్ పరిధిలో చెరువులు సంరక్షణ హైడ్రా నిర్వహిస్తోంది. చెరువులు కబ్జా కాకుండా కాపాడే బాధ్యత హైడ్రా ది. ఇప్పటికే హైడ్రా చర్యలు, చేపట్టిన డ్రైవ్ల సంచలనం. ఫిర్యాదు అందితే ...విచారించి చర్యలు తీసుకుంటుంది. కానీ గంగరాయి చెరువు అంశంలో అలా జరగడం లేదు. ఫిర్యాదు చేసినా హైడ్రా నుంచి స్పందన లేదు. ఇటు మున్సిపల్ అధికారులు కూడా చేతులెత్తేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. "మేము భవిష్యత్తు కోసం చెరువు కాపాడాలని చూస్తే, అధికారులు మాత్రం ప్రస్తుత మౌనంతో అక్రమార్కులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు అధికారులను ఎరలుగా చేసి ఆక్రమణలు సాగుతున్నాయని ఆరోపిస్తూ, తక్షణం అధికారులు జోక్యం చేసుకొని చెరువు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని అంటున్నారు. ఎఫ్టీఎల్ భూముల హద్దులు ఖచ్చితంగా గుర్తించి, రక్షణ గోడలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకూ, భవిష్యత్తు తరాలకూ చెరువులు జీవనాధారంగా నిలుస్తాయని గుర్తించి, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బీఆర్ఎస్ హయాంలో అస్తవ్యస్త పాలన

సూర్యాపేట(కలెక్టరేట్), : బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. రాజకీయ, ఆర్థిక సమస్యలున్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అందరం కలిసి సమస్యలను పరిష్కరించుకుంటూ మందుకు సాగుతున్నామని చెప్పారు. శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ధాన్యం కొనుగోళు ,, వ్యవసాయం, భూభారతి, ఇరిగేషన్, ఇందిరమ్మ ఇళ్లపై నిర్వహించిన నల్లగొండ ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో అగ్రగామిగా నిలిచిందన్నారు. రైతుభరోసాకు రూ.13వేలకోట్లు, రైతుల రుణమాఫీకి రూ.21వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయాలన్నారు. తప్పులు చేసే అధికారులు ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. గత పదేళ్లలో అధికారుల అలసత్వం, అవినీతి ఎక్కువగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటిన్నంటినీ విడనాడాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటిని సక్రమంగా అమలు చేయడంలో కలెక్టర్లు ముఖ్యభూమిక పోషించాలని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో లేకపోయినా సన్నబియ్యం ఇస్తున్నందున ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందన్నారు.

## అటవీ చట్టాలు సంస్కరించండి

కేంద్రానికి రాష్ట్ర మంత్రి సీతక్క విజ్ఞప్తి

హైదరాబాద్: అడవుల్లో నివసించే గిరిజనుల అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలను అడ్డుకోకుండా అటవీ శాఖ చట్టాలను సంస్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క విజ్ఞప్తి చేశారు. ఎస్డీఎఫ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పీఎం జన్మన్, ధర్తి అబజన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అనే కేంద్ర పథకాల అమలుపై శుక్రవారం హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో జరిగిన ఆగ్నేయ రాష్ట్రాల సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఛత్తీసగఢ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల గిరిజన సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు. అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అటవీ పర్యావరణ మంత్రిత్వశాఖ నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేలకుపైగా పక్కా గృహాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఇందిరా సౌరగిరి జల వికాసం' పథకం పేరిట పోడు భూములను రైతుల్కుసద్యం చేసుకునేందుకు వీలుగా సౌర విద్యుత్తు - పంపుసెట్లను అందించి నీటి పారుదల వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. సీఎస్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకం ఫలితాలు అడవుల్లోని ప్రతి గిరిజనుడికి అందుతాయని చెప్పారు. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి మనీష్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రశంసించారు. సమర్థవంతంగా ఆయా పథకాల అమలుకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి శరత్, ట్రైఫైడ్ ఎండీ హృదేశ్ కుమార్, ఛత్తీసగఢ్ గిరిజన సంక్షేమశాఖ అధికారి సోన్‌మోని బోరో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యం ఇవ్వండి

గిరిజన ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఐటీడీఏ పీఓలను మంత్రి సీతక్క కోరారు. హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో ఐటీడీఏ పీవోలతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఐటీడీఏ పరిధిలో ట్రైబల్ మ్యూజియం, విద్యార్థులకు లైబ్రరీ రీడింగ్ హాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో వాగుల మీద వంతెనల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని, అంగన్‌వాడీల బలోపేతానికి చర్యలు చేపట్టాలన్నారు.

## గోదావరి-కావేరీ అనుసంధానంపై మళ్లీ ఫోకస్!

హైదరాబాద్: గోదావరి-కావేరీ నదుల అనుసంధానం అంశంలో మళ్లీ కదలిక వచ్చింది. దీనిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు లేవనెత్తిన అభ్యంతరాలపై వచ్చేనెల 24వ తేదీ ఉదయం 11:30 గంటలకు హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లోని జల సౌధలో సమావేశం జరుగనున్నది. కేంద్ర జల వనరుల సంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ ఆధ్వర్యంలో జరిగే ఈ భేటీలో జాతీయ నీటి అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) నదుల అనుసంధాన టాస్క్‌ఫోర్స్ కమిటీ కూడా పాల్గొంటుంది. ఇప్పటి వరకూ పోలవరం ప్రాజెక్టు నుంచే గోదావరి-కావేరీ అనుసంధానం చేపట్టాలని పదే పదే పట్టు బట్టిన ఏపీ.. తాజాగా రూట్ మార్చింది. రూ.80,112 కోట్ల అంచనా వ్యయంతో పోలవరం నుంచి 200 టీఎంసీల నీటిని తరలించేందుకు కొత్తగా గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును తెర మీదకు తెచ్చిన ఏపీ.. దీని నిర్మాణానికి 2014-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 46(2), 46(3) సెక్షన్ల కింద వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కింద నిధులు కేటాయించాలని కోరుతోంది. గోదావరి-బనకచర్ల అనుసంధానంలో భాగంగా పల్నాడు జిల్లా బొల్లాపల్లిలో నిర్మించనున్న 200 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్ నుంచి గోదావరి-కావేరీ అనుసంధానం చేపట్టి కావేరీ బేసిన్‌కు నీటిని తరలించే ప్రతిపాదన పరిశీలించాలని కేంద్రాన్ని ఏపీ కోరింది. ఇప్పటి వరకూ సమ్మక్క సాగర్ నుంచి గోదావరి - కావేరీ అనుసంధానానికి ఎన్‌డబ్ల్యూడీఏతోపాటు కేంద్ర జలశక్తిశాఖ మొగ్గు చూపుతున్న నేపథ్యంలో ఏపీ ప్రతిపాదన నేపథ్యంలో జూన్ 24న జరిగే సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది.

రక్షణ కల్పించాలి: తెలంగాణ

గోదావరి-కావేరీ అనుసంధానంలో భాగంగా తరలించే 148 టీఎంసీల్లో 74 (50%) టీఎంసీల నీటిని తమకు కేటాయించాలని తెలంగాణ కోరుతున్నది. ఉమ్మడి నల్లగొండ జిల్లా గొట్టిముక్కల ఎగువన వ్యాలీలపై 2 రిజర్వాయర్లు నిర్మించడంతోపాటు వాటికి సమ్మక్క బ్యారేజీ నుంచి నీటిని వాడుకోవడానికి వెసులుబాటు కల్పించాలని వాదిస్తోంది. మరోవైపు, కృష్ణా జలాల పంపిణీపై ట్రైబ్యునల్ విచారణలో నీటి వాటాలు తేలిన తర్వాతే గోదావరి-కావేరీ లింక్‌లో నాగార్జున సాగర్ రిజర్వాయర్‌ను ఆన్‌లైన్ రిజర్వాయర్ (బ్యాలెన్సింగ్ రిజర్వాయర్)గా వినియోగించుకోవాలని ప్రతిపాదించింది. 83 మీటర్ల ఎత్తులో ఉన్న సమ్మక్క బ్యారేజీలో 83-87 మీటర్ల మధ్య నిల్వ చేసిన నీటిని మాత్రమే గోదావరి-కావేరీ అనుసంధానం కింద తరలించాలని తెలంగాణ సూచించింది. 83 మీటర్ల దిగువన ఉన్న నీటిని ముట్టుకోరాదని కూడా స్పష్టం చేసింది. సమ్మక్క బ్యారేజీ కింద 50 టీఎంసీలు, సీతారామ ఎత్తిపోతల పథకం/ సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు కింద 70 టీఎంసీలు, దేవాదులలో 38 టీఎంసీలను కలుపుకుని 158 టీఎంసీల అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగానికి తమకు రక్షణ కల్పించాలని తెలంగాణ మరో ప్రతిపాదన చేసింది. ఇక గోదావరి- కావేరీ అనుసంధాన ప్రక్రియలో సమ్మక్క బ్యారేజీ కన్వేయర్‌ను వినియోగించుకోవాలని సూచించింది.

## శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి బోనాల జాతర కరపత్రాల ఆవిష్కరణ



మర్రిగూడ - ప్రభాత సూర్య:మండలంలోని యరుగండ్లపల్లి గౌడసంఘం ఆధ్వర్యంలోజూన్ 7,8,9 తేదీలో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠమహేశ్వర బోనాల జాతర కరపత్రాలను గౌడ సంఘ సభ్యులు ఆవిష్కరించారు జూన్ 7 వ తేదీ నా ప్రత్యేక పూజలు, హోమాలు, యజ్ఞాలు,9వ తేదీన బోనాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడతాయని వారు. తెలిపారు. గౌడసంఘం సభ్యులు అధిక సంఖ్యలో బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుక్కుడపు ముత్యాలు గౌడ్, ముద్దం శ్రీనివాస్ గౌడ్, చామకూర ముత్తు గౌడ్,



పొలగోని సత్యనారాయణ గౌడ్,వడ్డేపల్లి గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# వక్రబుద్ధి కలిగిన వ్యక్తి.. ఎటువంటి ఉపశమనానికి అర్హత లేదు




న్యూఢిల్లీ : ఏడేళ్ల కుమార్తెపై లైంగిక వేధింపులకు పాల్పడిన వైద్యునిపై సుప్రీంకోర్టు గురువారం తీవ్రంగా మండిపడింది. మద్యం తాగిన అనంతరం మనిషి మృగంలా మారుతున్నాడని వ్యాఖ్యానించింది. వక్రబుద్ధి కలిగిన వ్యక్తి శిక్షను రద్దు చేయలేమని మండిపడింది. ట్రయల్ కోర్టు వైద్యుడిని దోషిగా నిర్ధారించిందని, ఎటువంటి ఉపశమనం కల్పించలేదని జడ్జీలు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులను నిలిపివేయాలని కోరుతూ కార్డియాలజిస్ట్ చేసిన విజ్ఞప్తిని స్వీకరించేందుకు ధర్మాసనం నిరాకరించింది. "నీ సొంత కుమార్తె పట్ల ఇలా ప్రవర్తించకూడదు. ఆ చిన్నారి తండ్రికి వ్యతిరేకంగా సాక్ష్యం ఎందుకు చెబుతుంది. చిన్న అమ్మాయి అయినా క్రాస్ ఎగ్జామినేషన్‌ను తట్టుకుంది. ఇటువంటి పనులు చేసినందుకు ఎలాంటి ఉపశమనం లభించదు. వక్రబుద్ధి కలిగిన వ్యక్తికి ఎటువంటి సస్పెన్షన్‌కు అర్హత లేదు. తాగితే మృగంలా ప్రవర్తిస్తున్నారు. కానీ మనం ఈ విధంగా వ్యాఖ్యానించకూడదు " అని ధర్మాసనం మౌఖికంగా పేర్కొంది. తాను వారణాసిలో ఉంటున్నానని, తన భర్త తన నుండి విడిపోయాడని, హల్ద్వానీలో నర్సింగ్ హెూమ్ నడుపుతున్నాడని బాలిక తల్లి పేర్కొంది. 2018 మార్చి 23న తన కుమార్తెను హల్ద్వానీకి తీసుకువెళ్లాడని, మార్చి 30న తనకు ఫోన్ చేసి తిరిగి తీసుకువెళ్లమని చెప్పాడని తెలిపింది. అనంతరం బాలిక తన తండ్రి చెడ్డవాడని, బాడ్ టచ్ చేసినట్లు తల్లికి తెలిపింది. తన భర్త తమ కుమార్తెపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కేసు నమోదు చేసింది

# అభిశంసన నిర్ణయాన్ని స్వాగతించిన అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్



న్యూఢిల్లీ : జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసనకు ఆమోదిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ స్వాగతించింది. ఇది న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంచుతుందని తెలిపింది. జడ్జీలు అవినీతిపరులుగా మారితే, కోర్టులపై ప్రజలకు ఉన్న విశ్వాసం పోతుందని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ తివారీ గురువారం పేర్కొన్నారు. కోర్టుల ఉనికికి అవినీతిపరులపై చర్యలు తీసుకోవడం చాలా అవసరమని అన్నారు. ఇక్కడ ప్రశ్న జస్టిస్ యశ్వంత్ వర్మ కాదని, ప్రజల విశ్వాసం మరియు ప్రజాస్వామ్యని అన్నారు. న్యాయవ్యవస్థ విశ్వాసం కోల్పోతే, ప్రజాస్వామ్యం అంతమవుతుందని అన్నారు. ఈ అభిశంసనకు అనుకూలంగా ఓటు వేయాలని ప్రతిపక్షపార్టీలకు విజ్ఞప్తి చేసినట్లు తివారీ తెలిపారు. ఢిల్లీలోని జస్టిస్ వర్మ అధికారిక బంగ్లాలో అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత స్టోర్ రూమ్ నుండి గుట్టలుగా నగదు కట్టలు వెలుగుచూసిన సంగతి తెలిసిందే. 2025 మార్చి 22న అప్పటి సిజెఐ సంజీవ్ ఖన్నా ఈ అంశంపై దర్యాప్తు కోసం ముగ్గురు సభ్యులతో కమిటీని నియమించారు. మార్చి 24న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీ హైకోర్టు జస్టిస్ వర్మను న్యాయపరమైన విధుల నుండి తొలగించింది. అనంతరం ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు.

# ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో 22 యూదు స్థావరాలను నిర్మిస్తాం



జెరూసలెం : ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో 22 యూదు స్థావరాలను నిర్మిస్తామని ఇజ్రాయిల్ గురువారం ప్రకటించింది. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇప్పటికే నిర్మించిన స్థావరాలను కూడా చట్టబద్ధం చేస్తామని తెలిపింది. " ఈ నిర్ణయం ' యూదయ మరియు సమారియా'పై మా పట్టును బలపరుస్తుంది" అని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిలె కాట్జ్ పేర్కొన్నారు. వెస్ట్‌బ్యాంక్ మరోపేరును ప్రస్తావించారు. "ఇజ్రాయిల్ భూమిలో మా చారిత్రక హక్కును నిలుపుకుంటుంది మరియు పాలస్తీనా ఉగ్రవాదాన్ని అణచివేయడానికి ప్రతిస్పందనగా ఉంటుంది" అని అన్నారు. ఇది ఇజ్రాయిల్‌కు ప్రమాదం కలిగించే పాలస్తీనా రాజ్య స్థాపనను నిరోధించే వ్యూహాత్మక చర్య అని కూడా అన్నారు. ఇజ్రాయిల్ ఇప్పటికే ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో 100కిపైగా స్థావరాలను నిర్మించింది. వీటిలో సుమారు 5,00,000 మంది నివసిస్తున్నారు. కొండ శిఖరంపై చిన్న పాటి స్థావరాల నుండి అపార్ట్‌మెంట్ బ్లాక్‌లు, షాపింగ్ మాల్స్, ఫ్యాక్టరీలు మరియు పబ్లిక్ పార్క్‌లతో పూర్తిగా అభివృద్ధి చెందిన కమ్యూనిటీల వరకు ఉన్నాయి. వెస్ట్‌బ్యాంక్‌లో 30 లక్షల మంది పాలస్తీనియన్లు నివసిస్తున్నారు. వారు ఇజ్రాయిల్ సైనిక పాలనలో ఉండగా, పాశ్చాత్య దేశాల మద్దతుగల పాలస్తీనియన్ అథారిటీ జనాభా కేంద్రాలను నిర్వహిస్తుంది. ఇక్కడి స్థిరనివాసులకు ఇజ్రాయిల్ పౌరసత్వం ఉంది. ఇజ్రాయిల్ ఇటీవల స్థిరనివాస నిర్మాణాలను వేగవంతం చేసింది.

# జూన్ 2న ఇస్తాంబుల్‌లో రెండవ రౌండ్ చర్చలు : రష్యా



మాస్కో : ఇస్తాంబుల్‌లో జూన్2న ఉక్రెయిన్‌తో రెండవ రౌండ్ శాంతి చర్చలను రష్యా ప్రతిపాదించిందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో తదుపరి రౌండ్ చర్చలు వాటికన్ లేదా జెనీవా వేదికగా జరగవచ్చని వార్తలు వెలువడిన నేపథ్యంలో రష్యా నుండి ఈ ప్రకటన వెలువడింది. పుతిన్ సహాయకులు వ్లాదిమిర్ మెడిన్స్కీ నేతృత్వంలోని రష్యా ప్రతినిధి బృందం మెమోరాండంను జూన్ 2న ఇస్తాంబుల్‌లో ఉక్రెయిన్‌కు అందించడానికి సిద్ధంగా ఉందని లావ్రోవ్ పేర్కొన్నట్లు స్థానిక మీడియా తెలిపింది. ఉద్రిక్తతలకు మూల కారణాలను అధిగమించే అన్ని అంశాలపై తమ వైఖరిని వివరిస్తూ రష్యా ఈ మెమోరాండంను అభివృద్ధి చేసిందని, వ్లాదిమిర్ మెడిన్స్కీ నేతృత్వంలోని తమ ప్రతినిధి బృందం వచ్చే సోమవారం ఇస్తాంబుల్‌లో జరిగే రెండవ రౌండ్ ప్రత్యక్ష చర్చల సందర్భంగా ఉక్రెయిన్ ప్రతినిధి బృందానికి అందించేందుకు మరియు అవసరమైన వివరణలను అందించడానికి సిద్ధంగా ఉందని లావ్రోవ్ పేర్కొన్నారు. రెండుగంటలకంటే తక్కువ సమయం పాటు జరిగిన మొదటి రౌండ్ చర్చల్లో, రష్యా బృందం ఇరువైపుల నుండి వెయ్యిమంది యుద్ధ ఖైదీలను మార్పిడి చేసుకునేందుకు, కాల్పుల విరమణ కోసం డిమాండ్లతో కూడిన మెమోరాండంను సిద్ధం చేయడానికి అంగీకరించాయి.

# నేతల మాటలు.. రగిలిన మంటలు



బాధ్యతాయుతమైన వ్యక్తులు మాట్లాడే మాటలు, వ్యవహార శైలి సమాజంలో సామాన్య ప్రజానీకానికి ఆదర్శంగా ఉండాలి. రాజ్యాంగబద్ధమైన పదవులలో ఉన్న ఎంఎల్ఎలు, ఎంపిలు, మంత్రులు జాతి గౌరవాన్ని, దేశ సమగ్రతను పెంపొందించే విధం గా మాట్లాడాలి. దురదృష్టవశాత్తు నేడు దేశంలో ప్రజాప్రతినిధులు మాట్లాడే భాష రోజుకురోజుకూ దిగజారిపోతోంది. జాతి ఐక్యతకు పాటుపడుతామని ప్రమాణం చేసిన వారే జాతి సమగ్రతకు హాని కలిగించేలా మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని సైనికుల త్యాగాలను, సామర్థ్యాన్ని కీర్తిస్తూ వారికి అండగా ఉండాల్సిన రాజకీయ నాయకత్వం సైనికులను అవమానకరపు మాటలతో వేధిస్తోంది. కులాలను, మతాలను సైన్యానికి ఆపాదిస్తూ దిగజారుడు మాటలతో దేశపరువును మంటగలుపుతున్నారు. వారానికో ఎపిసోడ్ మాదిరిగా ప్రజా ప్రతినిధులు చేస్తోన్న అడ్డగోలు, రోత వ్యాఖ్యలతో ప్రజలు దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. సైన్యాధికారిణి కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా నిసిగ్గుగా చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దేశప్రతిష్టను దిగజార్చాయి. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలు అందించిన కల్నల్ సోఫియా ఖురేషికి మతాన్ని ఆపాదిస్తూ ఉగ్రవాదుల సోదరిగా వర్ణించి దేశగౌరవానికి తలవంపులు తెచ్చాడు. మంత్రి విద్వేషపు మాటలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తించింది. చివరకు ఆ రాష్ట్ర హైకోర్టు మంత్రి వ్యాఖ్యలను సుమోటాగా తీసుకుని కేసు పెట్టమని ఆజ్ఞాపించటంతో అతని నోటిదూల తీవ్రత తెలుస్తోంది. హైకోర్టు కేసు నుంచి విముక్తి కోసం విజయ్ షా సుప్రీం కోర్టు మెట్లెక్కితే క్షమాపణలు చెప్పమని ఆజ్ఞాపించింది. విజయ్ షా క్షమాపణ చెప్పిన విధానాన్ని కూడా సుప్రీం కోర్టు ఆక్షేపించింది. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి అభ్యంతరం ఏంటని నిలదీసింది. ముగ్గురు సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయమని మధ్యప్రదేశ్ డిజిపిని ఆదేశించడంతో సిట్ ఏర్పాటు కాబడి మంత్రి వ్యాఖ్యలపై దర్యాప్తు చేస్తోంది. మంత్రి నోటి దురుసుతనంపై దేశంలోని వివిధ వర్గాల ప్రజలు, మేధావులు నిరసనను వ్యక్తం చేసినప్పటికీ మధ్యప్రదేశ్ ప్రభుత్వం అతనిని మంత్రివర్గం నుంచి తప్పించే ప్రయత్నం చేయలేదు. సుప్రీం కోర్టు ఈ వ్యవహారంలో పలు దఫాలుగా విజయ్ షా వ్యాఖ్యలపై అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేసినప్పటికీ భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం అతనిపై ఏ చర్యా తీసుకోకపోవడం దేశప్రజలను కలవరపెడుతోంది. ఉత్తరప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు మాజీ ఎంపి రామ్ గోపాల్ యాదవ్ బిజెపి నాయకులకు తానేమి తక్కువ కాదన్నట్లు అవాకులు, చవాకులు పేలాడు. సైనికాధికారులకు కులం, మతం అంటగడుతూ విద్వేషాన్ని రాజేశాడు. కల్నల్ సోఫియా ఖురేషిని మత ప్రాతిపదికపై బిజెపి మంత్రి విమర్శలు చేశాడని తను పనికిమాలిన వ్యాఖ్యలు చేశాడు. కల్నల్ సోఫియా ఖురేషి తోపాటు మీడియా బ్రీఫింగ్‌లో పాల్గొన్న వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, వైమానిక దాడులను వివరించిన ఎయిర్ మార్షల్ ఎకె భారతి కులాలను ఎంచి అనుచితంగా మాట్లాడాడు. రాజకీయ నాయకులు ఓటు బ్యాంకును స్థిరం చేసుకోవడానికి దేశంలో కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం పరిపాటి. దేశ రక్షణకోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి పనిచేసే సైనికుల మధ్య కులాల అడ్డుగోడలు కట్టడం సరైంది కాదనే ఇంగిత జ్ఞానం కూడా అతనికి లేకపోయింది. రేయింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా సరిహద్దులో కాపలాకాస్తున్న సైన్యానికి కులాల, మతాల ముసుగు తొడగడంతో పొరుగు దేశాల ముందు దేశం పరువు మసకబారింది. మధ్యప్రదేశ్ మంత్రి మాట్లాడిన మాటల మంటలు చల్లారక ముందే ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా ప్రజలపై, సైన్యంపై విషం చిమ్మాడు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ప్రజలు, సైన్యం ప్రధాని మోడీ కాళ్లకు మొక్కాలని అవమానించే రీతిలో మాట్లాడాడు. వాస్తవానికి ఇతరులకు గౌరవ మర్యాదలు ఇవ్వడంలో మోడీ ఎప్పుడు ముందుంటారు. ప్రధాని తనను కలవడానికి వచ్చే ప్రతిభావంతుల కాళ్లకు నమస్కారం చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మోడీకి ఇటువంటి నేపథ్యం ఉన్న పరిస్థితులలో దేశ ప్రజలు, సైన్యం ప్రధాని కాళ్లు మొక్కాలని ఉప ముఖ్యమంత్రి చెప్పడంలో ఔచిత్యం ఏమిటో తెలియడం లేదు. సైనికులు తమ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేసినందుకు కాళ్లు మొక్కాల్సి ఉండేనా? సైన్యం ధైర్యసాహసాలతో ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం చేసి పాకిస్తాన్‌ను కాళ్ళబేరానికి తీసుకొచ్చినందుకు సాగిలపడాలా? ప్రధానమంత్రి తీసుకునే నిర్ణయానికి ప్రజలు, ప్రతిపక్షాలు మద్దతు ఇచ్చి ఐక్యంగా నిలబడినందుకా? మొదలగు ప్రశ్నలకు కమలనాథుల నుంచి సమాధానం ఆశించడం వృథా ప్రయాసే అవుతుంది. దేశవ్యాప్తంగ ఓ వైపు పాకిస్తాన్ కుతంత్రాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు దౌత్యప్రచారానికి కమిటీలను నియమిస్తున్న కేంద్ర ప్రభుత్వం, మరోవైపు దేశంలోపల సైన్యంపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న తమ నాయకులను అదుపులో పెట్టలేకపోవడం విస్మయం కలిగిస్తోంది. దేశంలో పహల్గాం ఉగ్రదాడి, అనంతరం జరిగిన ఆపరేషన్ సిందూర్ పరిస్థితులపై బిజెపి నాయకులు మాట్లాడే మాటలకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. తాజాగా హర్యానా బిజెపి రాజ్యసభ సభ్యుడు రామచందర్ జంగ్రా ఉగ్రదాడిలో భర్తల ప్రాణాలు కోల్పోయిన మహిళలపై నోరు పారేసుకున్నాడు. భర్తలను కోల్పోయిన మహిళలకు స్ఫూర్తి, వీరోచిత లక్షణాలు లేవని ఉగ్రవాదులను వేడుకునే బదులు తిరగబడాల్సిందని నాలుకకు పని చెప్పాడు. విచక్షణా రహితంగా కాల్పులు జరుపుతున్న ఉగ్రమూకలపై నిస్సహాయులైన మహిళలు ఏ రకంగా పోరాటం చేస్తారో అతని మేధస్సుకే తెలియాలి. గతంలో జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సేను దేశభక్తుడిగా పార్లమెంటు సాక్షిగా బిజెపి ఎంపి ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ కీర్తించింది. రూ. 100 కోసం రైతు చట్టాల వ్యతిరేక నిరసన దీక్షలో మహిళా రైతులు కూర్చున్నారని ఎంపి కంగనా రనౌత్ ఎగతాళి చేసింది. జాతిపితపై, రైతులపై చేసిన విషపూరిత వ్యాఖ్యలకు గాను ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, కంగనా రనౌత్ పై బిజెపి ఆనాడే కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుని ఉంటే నేడు ప్రజలు, సైనికులు, వితంతువులపై అవమానకర, విద్వేష మాటలు వచ్చి ఉండేవి కావు. కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రధాన వార్తా స్రవంతిలో ఉండటానికి ఆలోచన రహితంగా ఏదిపడితే అది మాట్లాడటం, తరువాత క్షమాపణలు చెప్పటం, వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని బుకాయించటం అలవాటైపోయింది. ఢిల్లీలో జరిగిన ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల సిఎంలు, డిప్యూటీ సిఎంల మీటింగ్‌లో కీలకమైన అంశాలపై మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని, నోరు జారొద్దని సుతి మెత్తగా మోడీ చేసిన హెచ్చరిక ఏమాత్రం పని చేస్తుందో వేచి చూడాలి. దేశఐక్యత, సంస్కృతి సంప్రదాయాలు, గౌరవ మర్యాదలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పే బిజెపి తమ నాయకులు ఇష్టాను రీతిగా మాట్లాడే మాటలను అదుపు చేయనట్లయితే ప్రజల విశ్వాసాన్ని కోల్పోక తప్పదు.

# ఆశలు.. ఆకాంక్షలు..



కాలచక్రం గిర్రున తిరుగుతోంది. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం.. ఆ సందర్భంగా ఆందోళనలు.. డిసెంబరు 9న ప్రకటన, ఆ తర్వాత శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటు, అనంతరం పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం ఇవన్నీ మన కండ్ల ముందు జరిగిన సంఘటనలే. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి అప్పుడే 11 ఏండ్లు పూర్తయ్యాయి. జూన్ 2న 12వ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహించుకోబో తున్నాం. ఈ క్రమంలో నిజంగా ఆనాటి ప్రజల ఆశలు.. ఆకాంక్షలు నెరవేరాయా? ఏ ఉద్దేశంతోనైతే ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకున్నారో, పాలకులు ఆ ఉద్దేశా లను, కోరికలను తీర్చగలిగారా? అంటే నిర్మొహ మాటంగా 'లేదు.. కాదు' అనే సమాధానమే వస్తోంది. గత బీఆర్ఎస్ పదేండ్ల ఏలుబడిలో 'మేం చెప్పినవి చేశాం.. చెప్పనవి కూడా చేశాం' అంటూ ఆనాటి పాల కులు గొప్పలు చెప్పుకున్నారు. తాము మ్యానిఫెస్టోలో పెట్ట ని అంశాలను కూడా అమలు చేశామంటూ వారు జబ్బలు చరుచుకున్నారు. కానీ దీర్ఘకాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా రిటీలు, ఇతర పేదలకు అత్యంత ఆవశ్యకమైన మూడెకరాల భూమి, కేజీ టూ పీజీ ఉచిత విద్య తదితరాలను వదిలేశారు. భూమి అనేది వ్యక్తి ఆత్మగౌరవానికి, ఆర్థిక స్వావలంబనకు ప్రతీక. కానీ కీలకమైన ఈ హామీని అటకెక్కించిన కేసీఆర్ సర్కారు కార్పొరేట్లకు మాత్రం కారు చౌకగా భూములను అప్పగించింది. తెలంగాణ వస్తే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వ్యవస్థ ఉండబోదంటూ చెప్పిన బీఆర్ఎస్ ఆ తర్వాత ఆ వ్యవస్థను రద్దు చేయటం కాదుగదా, కనీసం ఆయా కార్మికులు ధర్నా చేసుకునే వీల్లేకుండా ధర్నా చౌక్‌నే ఎత్తేసింది. ప్రభుత్వంపై ఒక్కపైసా భారం పడకపోయినా కనీస వేతనాల జీవోలను సవరించేందుకు కేసీఆర్ సర్కారు ఇష్టపడలేదు. తెలంగాణలో ఆది నుంచీ కౌలు రైతుల సంఖ్య ఎక్కువ. అందుకే ఇక్కడ కౌల్దారీ చట్టం కూడా వచ్చింది. ఈ వాస్తవాన్ని విస్మరించిన గులాబీ బాస్ 'ప్రభుత్వానికి అసలు కౌలు రైతులతో ఎలాంటి సంబంధమూ లేదు' అంటూ శాసనసభ సాక్షిగా బల్లగుద్ది మరీ చెప్పారు. అంతేకాదు 'రైతు బంధు ఇస్తున్నాం గదా? ఇంక పంట నష్టపరిహారమేంది?' అంటూ ఆయన ఆగ్రహోదగ్రుడయ్యారు. పోడు రైతుల గోడును ఆ సారు ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు. కారు పార్టీ, ఆ ప్రభుత్వం సంగతిని పదేండ్లపాటు చూసి విసిగి వేసారిన తెలంగాణ ప్రజానీకం ఒక్కసారి అవకాశమిచ్చి చూద్దామనే ఉద్దేశంతో హస్తం పార్టీకి అధికారాన్ని అప్పగించారు. అయితే 'నమ్మి నానబోస్తే పుచ్చి పురుగులైనట్టు' గంతకు తగ్గ బంతలాగా నేటి కాంగ్రెస్ సర్కారు పరిస్థితి తయారైంది. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ 'ఆర్థిక పరిస్థితి' పేరుతో ఇప్పటిదాకా నెట్టుకొచ్చింది. ఆసరా పింఛన్ల పెంపు, రైతు బంధు (భరోసా) ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.7,500కు పెంపు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం, మహిళలకు ఆర్థిక స్వావలంబన కోసం నెలకు రూ.2,500 సాయం, చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు, పెండ్లయిన ఆడ పిల్లలకు తులం బంగారం లాంటి పథకాలను అమల్జేస్తామని చెప్పిన సీఎం రేవంత్ ఇప్పుడు 'నన్ను కోసినా, ఇంతకు మించి ఏం చేయలేను' అంటూ ఒకింత కాడి కింద పడేసినట్టుగా మాట్లాడటం విడ్డూరంగానే కాదు, వింతగానూ ఉంది. ఇప్పటి వరకూ రాష్ట్రాన్నేలిన ఏ ముఖ్యమంత్రి కేవలం ఏడాదిన్నర కాలంలో ఇంతలా నిరాశా, నిస్పృహలకు గురికాలేదనే రాజకీయ వ్యాఖ్యానాలు వినబడుతున్నాయి. బహుశా ఇలాంటి కామెంట్ల నుంచి తప్పించుకునేందుకే కాబోలు 'మిస్ వరల్డ్' పోటీలంటూ ప్రభుత్వం కొంగొత్త రాగం అందుకుంది. ప్రపంచంలో ఇప్పటి వరకూ ఏ ఒక్క ప్రభుత్వం ఇలాంటి ఈవెంట్లను భుజానేసుకున్నది లేదు. కాకపోతే ఏదో ఒక నగరంలో ఆ ఈవెంట్‌ను నిర్వహించుకోవటానికి అనుమ తులివ్వటం తప్ప, తానే దగ్గరుండి, ఖర్చు భరించి చేసింది లేదు. అది ఒక్క తెలంగాణకే 'సాధ్యమైంద'నే వ్యంగ్యాస్త్రాల ను అనేకమంది ఇప్పుడు విసురుతున్నారు. ఈ విషయంలో 'అనుకున్న దొక్కటీ, అయినది ఒక్కట' అంటూ రాష్ట్ర ప్రభుత్వం పాడుకోవటం తప్ప చేసేదేమీ లేదు. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమంలో కీలక నినాదా లైన నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో గత బీఆర్ఎస్ మాదిరిగానే నేటి కాంగ్రెస్ వ్యవహరి స్తోంది తప్ప కొత్తదనమేమీ లేదనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. నీళ్ల విషయంలో కేసీఆర్ సర్కార్ ఆర్భాటంగా కట్టిన కాళేశ్వరానికి అవినీతి మరకలు అంటటంతోపాటు పిల్లర్ల కుంగుబాట నేది ఆ పార్టీ అధినేత మెడకు చుట్టుకుంది. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఒక్క ఎకరాకూ అదనంగా నీరివ్వలేదని నీటిపారుదల నిపుణులు చెబుతున్నారు. ఇక రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రంపై కేసీఆర్ యుద్ధం ప్రకటిం చిందీ లేదు, రేవంత్ కాలు దువ్విందీ లేదు. నియా మకాలకు సంబంధించి అటు గులాబీ ప్రభుత్వం, ఇటు హస్తం సర్కార్ రెండూ జాబ్ క్యాలెండర్‌ను అటకెక్కించాయి. పదేండ్ల తన ఏలు బడిలో కేసీఆర్ అడపాదడపా కొన్ని నియామకాలు చేపట్టినట్టు వ్యవహరించి, మూడోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత వాటికి నియామక పత్రాలు ఇస్తామని చెప్పి, అభాసుపాలయ్యారు. ఆ తర్వాత వచ్చిన రేవంత్.. 2024 అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి, ఇప్పటివరకూ అమలు చేయలేదు. మరి ప్రజల ఆశలు.. ఆకాంక్షలు నెరవేరినట్టా? నెరవేరనట్టా?

# వెండితెర వివాదం!



తెలుగు సినిమా పరిశ్రమలో గతంలో ఎన్నడూ లేని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అనేక సంక్షోభ సమయాల్లో ప్రభుత్వంతో కలిసి అడుగులేసి రాష్ట్ర ప్రజానీకానికి అండగా నిలిచిన చరిత్ర తెలుగు సినిమాది! ప్రభత్వాల్లోని పెద్దలు కూడా సినీ పరిశ్రమకు వచ్చిన కష్టాన్ని తమదిగా భావించి పరిష్కరించడానికి కృషి చేసేవారు. పరస్పరం వ్యక్తమైన ఆ సౌహార్ధత, స్నేహ భావాల వల్లే చెన్నై (ఒకప్పటి మద్రాసు) నుండి తెలుగు పరిశ్రమ భాగ్యనగరానికి తరలిరాగలిగింది. లేకుంటే ఇప్పటికీ తెలుగు పరిశ్రమకు తమిళనాడే కేరాఫ్ అడ్రస్‌గా ఉండేది! కానీ, పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణితో సాగే ఆ బంధాలు ఇప్పుడు మాయమవుతున్నాయి. వెండితెర రాజకీయ రంగును పులుముకుంటోంది. రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' చిత్రం విడుదలకు సిద్ధమైన సమయంలోనే థియేటర్ల బంద్ అంశం తెరమీదకు రావడం, దానికి పవన్‌కల్యాణ్ తీవ్రంగా స్పందించడంతో వివాదం ఒక్కసారిగా భగ్గుమంది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రభుత్వ, సినీ ప్రముఖుల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. నిజానికి ఇది ఇప్పటికిప్పుడు ముందుకొచ్చిన అంశం కాకపోవచ్చు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సినిమా సమస్యల పరిష్కారం కోసం తన నివాసానికి వచ్చిన సినీ ప్రముఖులు చిరంజీవి తదితరులకు సరైన మర్యాద ఇవ్వలేదంటూ వివాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. సినిమా రంగానికి చెందిన వారు కొందరు టిడిపితో మరికొందరు వైసిపితో సన్నిహితంగా ఉండటంతో ఈ వివాదం గత ఎన్నికల్లో ప్రచారాస్త్రంగా కూడా మారింది. మెగాస్టార్‌గా గుర్తింపు పొందిన చిరంజీవికి, ఆయన బంధువు సినీ ప్రముఖులు అల్లు అరవింద్ కుటుంబాల్లో నెలకొన్న వివాదాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. బంద్ ప్రకటనలో కుట్ర ఉందని, దాని వెనుక ఉన్న వారిని వెలికితీయాలని పవన్‌కల్యాణ్ అనడం వెనుక ఈ కోణం కూడా ఉండవచ్చు. అనంతరం అల్లు అరవింద్, దిల్ రాజు వంటి వారు వివరణలిచ్చారు. తాజా వివాదంలో థియేటర్ల నిర్వహణ, టికెట్ ధరల నియంత్రణ, ప్రభుత్వ సహకారం, తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. పరిశ్రమలో ఉన్న కొందరు నిర్మాతలు, పంపిణీదారులు వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశమైంది. పవన్ కల్యాణ్ స్వయంగా సినిమా హాళ్లలో సౌకర్యాలు, తినుబండారాల ధరలు వంటి అంశాలను ప్రస్తావించారు. నిర్మాతలు తమ సినిమాలకు ఖర్చు పెరిగిందని టిక్కెట్ ధరలు పెంచాలని కోరుతున్నారు. పలుకుబడి ఉన్న వారు ప్రభుత్వ పెద్దలను కలిసి వ్యవహారాలను చక్కబెట్టుకుంటే, ఆ పని చేయలేని చిన్న నిర్మాతలు చిక్కిపోతున్నారు. అధికారులూ, నిర్మాతలూ టికెట్ ధరల కోసం కోర్టు మెట్లెక్కాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కొత్త ఫిల్మ్ పాలసీ తెస్తామంటూ చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఎనిమిదేళ్లుగా చిన్న సినిమాలకు సబ్సిడీలు విడుదల కావడం లేదు. నంది అవార్డులు నిలిచిపోయాయి. స్టూడియోల అభివృద్ధి ఒక కలగా మారింది. హైదరాబాద్‌లో వందల కోట్ల పెట్టుబడులతో సినిమాలు తీస్తుంటే, మన రాష్ట్రంలో విజయవాడ, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో కనీస మౌలిక వసతులే లేవు. షూటింగ్ లైసెన్స్‌లకు కూడా ఒక విధానం లేదు. ఆధునిక వసతులతో టెక్నికల్ యూనిట్లు, సౌండ్ స్టూడియోల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ఇవేవీ లేకుండా రాష్ట్రంలో సినిమా పరిశ్రమ ఎలా అభివృద్ధి చెందుతుంది? హైదరాబాద్ నుండి ఇక్కడకు ఎందుకు తరలి వస్తుంది? ఇక మల్టీప్లెక్స్‌ల్లో చిన్న వాటర్ బాటిల్, పాప్‌కార్న్, సమోసా ధరలు సగటు ప్రేక్షకులకు చుక్కలు చూపిస్తున్నాయి. టిక్కెట్ల ధరలు కూడా భారీగా పెరిగాయి. వీటి కారణంగానే చాలా కుటుంబాలు సినిమాలకు వెళ్లడం మానుకుంటున్నాయి. సినిమా పరిశ్రమ కళకళలాడాలంటే ప్రజలు థియేటర్లకు వెళ్లాలి. అది జరగాలంటే, టిక్కెట్ల ధరలు పెంచడం వంటి తాత్కాలిక చర్యలు ప్రజల జేబుకే చిల్లుపెడతాయి. కక్ష సాధింపు చర్యలు, బెదిరింపులు పరిష్కారం కావు. తెలుగుదేశం, జనసేన పార్టీల వ్యవస్థాపకులు సినీ రంగం నుండి వచ్చినవారే. తమ మూలాలను మరచిపోకుండా, సమన్వయంతో పరస్పర చర్చల ప్రాతిపదికన సినిమా సంక్షోభాన్ని ప్రభుత్వమే పరిష్కరించాలి. అంతిమంగా సామాన్య ప్రజలకు చౌకగా వినోదం అందుబాటులో ఉండాలి.

## సొంత పార్టీ నేతల విమర్శలపై స్పందించిన శశిథరూర్



న్యూఢిల్లీ : సొంత పార్టీ నేతల విమర్శలపై కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ స్పందించారు. సర్జికల్ స్ట్రైక్స్‌పై తాను చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నేతలు వక్రీకరించారని, పనామా పర్యటనలో తాను గతంలో జరిగిన స్ట్రైక్స్ గురించి ప్రస్తావించలేదని శశిథరూర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన 'నా మాటలను వక్రీకరించడానికి విమర్శకులకు స్వాగతం చెబుతూ.. కానీ నేను నిజంగా మంచి పనులు చేయాల్సి ఉంది' అని థరూర్ కాంగ్రెస్ నేతల విమర్శలకు ఎక్స్ పోస్టులో సున్నితంగా చురకలంటించారు. శశిథరూర్ పనామా పర్యటన బృందానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా పనమాలో ఆయన ఉగ్రవాదం గురించి విలేకరులతో మాట్లాడుతూ.. 'గతంలో ఉగ్రదాడులను భారత్ భరిస్తూ వచ్చింది. కానీ ఇటీవలి కాలంలో దెబ్బకు దెబ్బ తీస్తోంది. ఉరీ (2016), పుల్వామా, పహల్గాం ఇలా వరుస దాడుల అనంతరం.. భారత్ పాకిస్థాన్‌లోకి వెళ్లి మరీ వారి స్థావరాలను ధ్వంసం చేశామని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ఉదిత్‌రాజ్ విమర్శించారు. 2016లో ప్రధాని మోడీ సారథ్యంలో తొలిసారి భారత సైన్యం పాక్‌లోకి చొచ్చుకుపోయిందని శశిథరూర్ చెప్పారని ఆయన విమర్శించారు. శశిథరూర్ బిజెపి సూపర్ అధికార ప్రతినిధిగా నియమించాలని ఉదిత్ వ్యంగ్యంగా అన్నారు. ఈ వ్యాఖ్యలపైనే తాజాగా శశిథరూర్ స్పందించారు.

## ట్రంప్ వైఖరి పట్ల ప్రధాని మౌనం వీడరా?



న్యూఢిల్లీ : ట్రంప్ వైఖరి పట్ల మౌనాన్ని వీడరా అని కాంగ్రెస్ ప్రధాని మోడీని ప్రశ్నించింది. ఆర్థిక విధానాలపై విమర్శనాత్మక చర్చలకు బదులుగా ప్రధాని మోడీ ప్రశంసలను ఇష్టపడుతున్నారని కాంగ్రెస్ కమ్యూనికేషన్ ఇన్‌చార్జ్ జైరాం రమేష్ గురువారం మండిపడ్డారు. మన ప్రధాని సుంకాల గురించి వినడానికి ఇష్టపడరు. ఆయన తారీఫ్ (ప్రశంసలు) మాత్రమే వినాలనుకుంటున్నారని అన్నారు. అందుకే ప్రధాని మౌనంగా ఉన్నారని అన్నారు. అనేక అంతర్జాతీయ వేదికలపై భారత్ పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఘనతను ట్రంప్ తీసుకుంటున్నా.. ప్రధాని మాత్రం మౌనంగా ఉండటాన్ని ఎంచుకుంటున్నారని అన్నారు. అధ్యక్షులు టంప్ అమెరికా, సౌదీ అరేబియా, ఖతార్‌లలో 11 రోజుల్లో 8 సార్లు భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విమరణ తన వల్ల జరిగిందని ప్రకటించారని అన్నారు. సుంకాలను ప్రయోగించాను మరియు కాల్పుల విరమణతో అంతర్జాతీయ వాణిజ్యం పెరుగుతుందని ఇరు దేశాలకు చెప్పానని అన్నారు.

## నాజోలికి వస్తే బాగుండదు.. బిఆర్ఎస్ కు కవిత వార్నింగ్



**హైదరాబాద్, :** ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా? అంటూ పరోక్షంగా మాజీ మంత్రి కెటిఆర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని.. కానీ, కెసిఆర్ వద్దని వాదించారని చెప్పారు. లీకువీరులను పట్టుకోమంటే.. గ్రీకువీరులు దండెత్తారుని.. తన జోలికి వస్తే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని కవిత అన్నారు. 2013లో కాంగ్రెస్‌తో మాట్లాడానని.. అప్పటి నుంచి ఇప్పటివరకు మళ్లీ మాట్లాడలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదని తెలిపారు. "కెసిఆర్‌ను మేమే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారు. కెసిఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు. నాపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదు. పార్టీ సోషల్ మీడియాలో నన్ను టార్గెట్ చేశారు. నా లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందే.కెసిఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదు. ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా. నేను వాళ్లలా చిచోరా రాజకీయాలు చేయను, హుందాగా ఉంటా. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున నేను చేస్తున్నా. పార్టీలో కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కనపెట్టడం లేదు. బిఆర్ఎస్‌లో కెసిఆర్ ఒక్కరే నాయకుడు. పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించను" అని కవిత పేర్కొన్నారు.

## కవిత ఏం మాట్లాడిందో తెలీదు: సబితా



హైదరాబాద్: కవిత ఏం మాట్లాడిందో తనకు తెలీదని.. ఆమె వ్యాఖ్యలపై పార్టీ స్పందిస్తుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. విద్యను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. గత పదేళ్లలో విద్యకు కేసీఆర్ ఏం చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను వ్యతిరేకించడం లేదు. విధాన పరమైన నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నాం. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రూ.80 కోట్లని ఒకసారి.. మరోసారి 125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అన్నారు. ఇప్పుడేమో రూ. 200 కోట్లకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అంటున్నారు. ఇలా ఎందుకు అంచనాలు పెంచుతున్నారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి ఎంత ఖర్చు పెడుతున్నారో చెప్పండి" అంటూ సబితా ప్రశ్నించారు. ఏడాది కాలంగా విద్యలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు?. ఎన్ని నియోజక వర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రణాళిక ఏంటో ప్రభుత్వం స్పష్టం చేయాలి. పెండింగ్ 8 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించండి. భవనాలు మాత్రమే కడితే సరిపోదు. సిలబస్‌లో ఏం మార్పు తెస్తున్నారు. ఆ స్కూళ్లలో ఎవరికి అడ్మిషన్స్ ఇస్తారు. సైనిక్, నవోదయ, మోడల్, మన ఊరూ-మన బడి, మండల స్థాయి స్కూళ్లను ఏం చేస్తారో ప్రభుత్వం చెప్పాలి. ..మా హయంలో ఉద్యోగాలే ఇవ్వలేదనీ రేవంత్ మాట్లాడుతున్నాడు. ఏడాదికి మీరు ఇస్తామన్న ఉద్యోగాలు ఇచ్చారా?. కుల వృత్తులకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే బర్లు, గొర్లు పంచారు. రెసిడెన్షియల్ స్కూల్లో పిల్లలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు." అంటూ సబితా మండిపడ్డారు.

# పాశ్చాత్య దేశాల 'ప్రాయశ్చిత్తం'



గాజాలో కళ్లముందు 19 నెలలుగా మారణహోమం సాగుతున్నా గుడ్లప్పగించి చూసిన పాశ్చాత్య దేశాలు ఇప్పటికి తెలివి తెచ్చుకున్నాయి. ఇజ్రాయెల్ సాగిస్తున్న ఊచకోత 'నైతికంగా సమర్థించ లేనిది, పూర్తిగా అసమతౌల్యమైనద'ంటూ కొత్త రాగం అందుకున్నాయి. మొదట బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు ఇజ్రాయెల్ తీరును వ్యతిరేకిస్తూ ప్రకటన చేయగా, కాస్త ఆలస్యంగా అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ), జర్మనీ శ్రుతి కలపడం కొత్త పరిణామం. ఇన్నాళ్ల పాపానికిది ప్రాయశ్చిత్తం అనుకోవచ్చా? అనుమానమే. గాజాలో ఏణ్ణర్థం నుంచి అదే పనిగా బాంబుల వర్షం కురి పిస్తూ వేలాదిమంది ప్రజలనూ... వారికి తిండి నీళ్లు ఇచ్చేందుకూ, చికిత్స అందించేందుకూ వచ్చినవారిని సైతం హతమారుస్తుంటే ఈ దేశాల్లో ఎవరికీ నోరు పెగల్లేదు. ఇప్పటికీ వాటి వైఖరి పెద్దగా మారినట్టు కాదు. ఎందుకంటే... ఊచకోత సమర్థనీయం కాదంటూనే ఆత్మరక్షణ చేసుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉన్నదని ఎప్పటిలా మర్కట తర్కానికి దిగుతున్నాయి. 2023 అక్టోబర్ 7న పాలస్తీనాపై ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు ప్రారంభించింది మొదలు పాశ్చాత్య దేశాలు ఈ వాదనే చేస్తున్నాయి. హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి 1,200 మంది ఇజ్రాయెల్ పౌరుల్ని కాల్చిచంపి, 251 మందిని అపహరించుకు వెళ్లినప్పటి నుంచీ ఇజ్రాయెల్ ప్రతీకారం మొదలైంది. ఆత్మరక్షణ చేసుకునే హక్కు ప్రతి దేశానికీ వుంటుంది. కానీ దానికుండే పరిమితి మాటే మిటి? ఎన్ని నెలలపాటు బాంబుల వర్షం కురిపిస్తే... ఎన్ని వేలమందిని చంపితే ఆత్మరక్షణ చేకూరు తుంది? 2,000 పౌండ్ల (907 కిలోల) బంకర్ బస్టర్ బాంబులు ఒక చిన్న ప్రాంతమైన గాజాపై ప్రయోగిస్తుంటే, ఆ దాడుల్లో వేలాదిమంది అమాయక పౌరులూ, ముఖ్యంగా పిల్లలూ, స్త్రీలూ చని పోతుంటే ఎవరూ మాట్లాడలేదు. ఇజ్రాయెల్ దళాలు మూడు నెలలుగా గాజాను పూర్తిగా దిగ్బంధించి అక్కడికి అంతర్జాతీయ సహాయ బృందాలు అడుగుపెట్టకుండా పహారా కాస్తున్నాయి. తామే ఆ సాయాన్ని అందిస్తామంటూ అమెరికా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. అదెంత బూటకమో తరచూ మీడియాలో వస్తున్న కథనాలే చెబుతున్నాయి. రోజుల తరబడి ఆహారం, మంచినీరూ లభించక వేలాదిమంది మృత్యుముఖంలో వున్నారని ఆ కథనాలు వివరిస్తున్నాయి. ఆకలికి తాళలేక వాహ నాల వెంబడి పరుగులు తీస్తున్నవారిని కూడా నిర్దాక్షిణ్యంగా కాల్చిచంపిన ఉదంతాలు వెలుగులో కొచ్చాయి. చివరకు అమెరికా-ఇజ్రాయెల్ సహాయ బృందాలను పర్యవేక్షించే చీఫ్ జేక్ ఉడ్ ఆ బాధ్య తల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ బృందాల సాయమంతా కూడా ఇజ్రాయెల్ అధీనంలోని దక్షిణ గాజాలో నాలుగు శిబిరాల ద్వారా మాత్రమే అందుతోంది. సాయం కావాల్సిన వాళ్లు కిలోమీటర్ల దూరం నడిచిపోవాల్సి వస్తోంది. ఉత్తర గాజాకు ఆ మాత్రం సాయం కూడా లేదు. నదురూ బెదురూ లేకుండా ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండపై సంపన్న రాజ్యాలు ఇప్పుడే ఎందుకు మాట్లాడుతున్నాయి? ఒక నెత్తుటి హెూమానికి తాము మౌన సాక్షులుగా మిగిలిపోయా మన్న నింద పడకూడదని, తమ చేతులు కూడా నెత్తుట తడిశాయని చరిత్రలో నమోదు కారాదని అవి తహతహలాడుతున్నాయి. ఈ దేశాలన్నీ ఇజ్రాయెల్‌కు ఎడాపెడా సైనిక సామగ్రి తరలించినవే. కోట్లాది డాలర్లు కుమ్మరించినవే. భద్రతా మండలిలో దాన్ని సమర్థించినవే. ఇప్పుడు బ్రిటన్ ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధిస్తామని ప్రకటించింది. కొనసాగుతున్న వాణిజ్య చర్చలను నిలుపుదల చేసింది. పాలస్తీనా ఏర్పాటు అంశంపై వచ్చే నెలలో సౌదీ అరేబియాతో కలిసి సదస్సు నిర్వహించ నున్నట్టు ఫ్రాన్స్ ప్రకటించింది. ఇవి నిజానికి కంటి తుడుపు చర్యలు. కానీ ఈమాత్రం చర్యలు కూడా సమ్మతం కాదంటోంది ఇజ్రాయెల్. బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు పరోక్షంగా హమాస్ బలపడేందుకు దోహదపడుతున్నాయని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఆరోపించారు. ఇప్పటికి 594 రోజులుగా ఏకపక్షంగా ఇజ్రాయెల్ సాగిస్తున్న నరమేధానికి ఇంతవరకూ 61,700 మంది మరణించగా, అందులో 20,000 మంది పసివాళ్లని అంచనా వేస్తున్నారు. శిథిలాల కింద కన్నుమూసిన వారెందరో ఇంకా తెలియలేదు. వేలాదిమంది పిల్లలు అనాథలుగా మిగిలిపోగా, మరిన్ని వేలమంది పిల్లలు కాళ్లూ చేతులూ పోగొట్టుకుని వైద్యసాయం సక్రమంగా అందక రోదిస్తున్నారు. ఈ మారణహెూమానికి ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. రోజుల తరబడి ధర్నాలు సాగాయి. పాశ్చాత్య దేశాల్లో పాలస్తీనా ప్రధాన చర్చనీయాంశమైంది. కానీ ఇవేవీ ఇజ్రాయెల్‌నుగానీ, దానికి అండగా వుంటున్న సంపన్న రాజ్యాల పోకడలనుగానీ మార్చలేకపోయాయి. ఇజ్రాయెల్ వాణిజ్యంలో మూడోవంతు వాటా యూరప్ దేశాలదే. ఆ దేశాలు తల్చుకుంటే, చిత్త శుద్ధితో ఆంక్షలు అమలు చేస్తే ఇజ్రాయెల్ మనుగడ ఇబ్బందుల్లో పడుతుంది. మొదటి నుంచీ అండగా ఉంటున్న అమెరికా ఆ దేశాలతో చేతులు కలిపితే దాని పరిస్థితి మరింత దిగజారుతుంది. కనీసం అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఆదేశాలను పాటిస్తే ఇజ్రాయెల్‌కు ఊపిరాడదు. కానీ అవి నిజంగా అంత పని చేస్తాయా? అసలు ఇజ్రాయెల్‌లోనే నెతన్యాహూపై తీవ్ర వ్యతిరేకత బయల్దేరింది. ఇప్పుడు ఆయన్ను సమర్థించేవారు 25 శాతం మించరని చెబుతున్నారు. ఇజ్రాయెల్‌ను ఏమాత్రం తక్కువ చేసినా అది ఇరాన్‌కు బలం చేకూరుస్తుందన్న భయం పాశ్చాత్య దేశాలకుంది. ఆ దేశాల్లో రెండో ప్రపంచ యుద్ధానంతర రాజకీయాలన్నీ ఇజ్రాయెల్‌తో ముడిపడి వున్నాయి. దాన్ని తెంచుకోవటమంటే ఒక కొత్త ఒరవడికి తెరతీయడమే. అంత సాహసం చేయలేక కంటితుడుపు చర్యలు ప్రకటించాయి. కానీ ఇప్పటికే సమయం మించిందని ఆ దేశాలు గ్రహిస్తే మంచిది.

# నకిలీ సీడ్.. అమ్మకాలు స్పీడ్



హైదరాబాద్: రాష్ట్రంలో నకిలీ పత్తి విత్తనాల దందా యథేచ్ఛగా సాగుతోంది. మాయమాటలతో రైతులను కొందరు వ్యాపారులు నిండా ముంచుతున్నారు. నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేసి, అక్కడక్కడా అరెస్టులు చేస్తున్నప్పటికీ.. మోసాలు ఆగడం లేదు. ఓ వైపు నిషేధిత బీజీ-3 (బోల్‌గార్డ్-3) విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తూ.. దిగుబడి ఇవ్వటంలేదని తిరస్కరించిన విత్తనాలను లూజ్‌గా రైతులకు అంటగడుతున్నారు. నిషేధిత బీజీ-3 విత్తన కంపెనీలతోపాటు కొందరు దళారులు జిల్లాల్లో ఏజెంట్లను నియమించుకొని నకిలీ విత్తనాల దందా సాగిస్తున్నారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ముందుగానే ప్రవేశిస్తున్న నేపథ్యంలో రైతులు పత్తి సాగుకు సిద్ధమవుతున్నారు. ఇదే అదనుగా దళారులు నిషేధిత బీజీ-3, లూజ్ పత్తి విత్తనాలను విక్రయిస్తున్నారు.

### ఆదిలాబాద్, పాలమూరు జిల్లాలే తొలి టార్గెట్..

రాష్ట్రంలో వానకాలం సీజన్‌లో అత్యధికంగా పత్తి సాగు చేసేది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో. ఇక్కడ వానకాలం సీజన్‌లో 11 లక్షల ఎకరాల వరకు పత్తి సాగవుతుంది. 5 లక్షల ఎకరాలు, అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో పత్తి సాగయ్యే ఉమ్మడి జిల్లాల్లో మహబూబ్‌నగర్, నల్లగొండ, మెదక్, వరంగల్ ఉన్నాయి. సీజన్ ప్రారంభానికి ముందే దళారులు ఈ జిల్లాలపై దృష్టి పెట్టారు. ఇప్పటివరకు ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లోనే సుమారు 5 టన్నుల నకిలీ విత్తనాలను అధికారులు పట్టుకున్నారు. నాలుగు రోజుల క్రితం కాగజ్‌నగర్‌లో రూ.60 లక్షల విలువైన 20 క్వింటాళ్ల బీజీ-3 విత్తనాలను పోలీసులు సీజ్ చేశారు. కొద్ది రోజుల క్రితం కర్ణాటక నుంచి మంచిర్యాల వెళు న్న రూ.98.75 లక్షల విలువైన 3,750 కిలోల (3.7 టన్నులు) విత్తనాలను పట్టుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల, నాగర్‌కర్నూలు, గద్వాలలో కూడా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న దళారులు పోలీసులకు చిక్కారు.

### నిషేధం మాటున దర్జాగా విక్రయాలు

దేశంలో బీజీ-1, బీజీ-2 హైబ్రిడ్ విత్తనాలను మాత్రమే రైతులు సాగుచేయాలనే ఆంక్షలు ఉన్నాయి. భూసారం తీవ్రంగా దెబ్బ తినడంతోపాటు, వాతావరణ కాలుష్యానికి కారణమవుతుందన్న శాస్త్రవేత్తల సూచనల మేరకు దేశంలో బీజీ-3 రకాలను నిషేధించారు. అయితే వీటిని అక్రమంగా ఉత్పత్తి చేస్తున్న కొన్ని సంస్థలు.. ఏజెంట్ల ద్వారా నేరుగా రైతులకు సరఫరా చేస్తున్నాయి. బీజీ-2 సాగుచేస్తే విత్తనం నాటిన 60 రోజుల తర్వాత దోమ పోటు ఉంటుందని, బీజీ-3 అయితే పంట దిగుబడి పూర్తయ్యేంతవరకు దోమపోటు, తెగుళ్ల తాకిడి ఉండదని, దిగుబడి సైతం బీజీ-2 కంటే 30 శాతం ఎక్కువగా వస్తుందని రైతులను నమ్మిస్తున్నారు. దీంతో రైతులు వీటివైపు ఆకర్శితులవుతున్నారు. అనేక చోట్ల రైతులు బీజీ-2తో కలిపి బీజీ-3 విత్తనాలను సాగుచేస్తున్నారు. జీబీ-3 సాగును అధికారులు నియంత్రించలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి.


### బీజీ-2 హైబ్రిడ్ విత్తన పాకెట్ ధర రూ.901

బీజీ-2 పత్తి విత్తన ప్యాకెట్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచింది. గత సంవత్సరం 475 గ్రాముల ప్యాకెట్ ధర రూ.864 ఉండగా, తాజాగా రూ. 37 పెంచి రూ. 901గా నిర్ణయించింది. ఏ కంపెనీకి చెందిన హైబ్రిడ్ విత్తన ప్యాకెట్ అయినా రూ.901లకే రైతుకు విక్రయించాలి. ఈ నేపథ్యంలో లాభాల కోసం డీలర్లు దళారుల ద్వారా అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాల పేరుతో నిషేధిత బీజీ-3 లూజ్ విత్తనాలను కిలోకు రూ.2 వేల నుంచి రూ.3 వేలకు విక్రయిస్తున్నారు. అదే సమయంలో తగిన దిగుబడి సామర్థ్యం లేవని పక్కన బెట్టిన విత్తనాలను తీసుకొచ్చి బీజీ-3 విత్తనాలతో కలిపి విక్రయిస్తున్నట్లు పోలీసుల దాడుల్లో తేలింది.

### నాణ్యమైన బీజీ-2 విత్తనాలే నాటాలి: వ్యవసాయ శాఖ

రాష్ట్రంలో ఈసారి 50 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందుకోసం 45 వేల క్వింటాళ్ల బీజీ-2 హైబ్రిడ్ విత్తనాలు అవసరం. అయితే, ఈ సీజన్‌లో రాష్ట్రంలోని అన్ని పత్తి విత్తన కంపెనీల వద్ద కలిపి 1,34,268 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ తెలిపింది.

# మళ్లీ కరోనా కలకలం



మరోసారి కరోనా మహమ్మారి కలకలం సృష్టిస్తోంది. దేశంలో అంతకంతకూ పెరుగుతున్న కేసుల సంఖ్య సహజంగానే అందరిలోనూ ఆందోళన కలిగిస్తోంది. ఐదేళ్ల కిందట విశ్వమంతటా విస్తరించి, లక్షలాది ప్రాణాలను కబళించిన ఈ పెనువ్యాధి పేరు వింటే ఇప్పటికీ వెన్నులో వణుకు పుడుతుంది. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్-19 వైరస్‌కు బలైన వారి సంఖ్య 70 లక్షల పైచిలుకే. అంతటి ప్రాణాంతక వ్యాధి కోరలు సాచి వస్తోందంటే ఎవరికి మాత్రం భయం కలగదు? సింగపూర్, హాంకాంగ్ దేశాలలో మొదలైన ఈ వైరస్ వ్యాప్తి రెండు వారాలు గడిచేసరికి ఇండియా గడప దాటి లోపలకు ప్రవేశించింది. ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాలలో పదుల సంఖ్యలో ఈ వైరస్ బారినపడినట్లు వార్తలు వినవస్తున్నాయి. ఒక్క కేరళలోనే 430 కేసులు బయటపడినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో ఒక వైద్యుడికే కరోనా సోకినట్లు వచ్చిన వార్తలు కలవరం కలిగిస్తున్నాయి. ఇప్పటివరకూ వెయ్యికి పైగానే కేసులు వెలుగు చూసినట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ లెక్కగట్టింది. గతంలో మారణహెూమం సృష్టించిన ఒమిక్రాన్ వైరస్సే ఇప్పుడూ వ్యాపిస్తున్నా, దాని ఉప వేరియంట్లే ప్రధానంగా వ్యాప్తిలో ఉన్నాయని, వాటివల్ల ప్రమాద తీవ్రత అంతగా ఉండదనీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ స్వయంగా పేర్కొనడం ఉపశమనం కలిగించే విషయం. ఒకప్పుడు రెండు రోజుల్లోనే వైరస్‌ల సంఖ్య రెట్టింపు అయ్యేవి. కాగా ప్రస్తుతం వాటి వ్యాప్తిలోనూ, సంఖ్యలోనూ వేగం కనిపించడం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎల్ఎఫ్ 7, ఎన్ బి 1.8.1 అనే కొత్త వేరియంట్లు ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్నట్లు ఇండియన్ జెనోమ్ కన్సార్షియం గుర్తించింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ సైతం ఇప్పటివరకూ ఎలాంటి మార్గదర్శకాలూ విడుదల చేయకపోవడాన్ని బట్టి చూస్తే ఇప్పటి వైరస్ ప్రభావం అంతంత మాత్రమేనని స్పష్టమవుతోంది. వాతావరణ పరిస్థితులు, సామూహికంగా మసలడం, ప్రయాణాలు పెరగడం వంటివి కేసుల పెరుగుదలకు కారణం కావచ్చనేది వైద్యనిపుణుల అనుమానం. గతంలో కోవిడ్ ప్రబలినప్పుడు అంతా అయోమయ వాతావరణం నెలకొని ఉండేది. ఏ జబ్బో, ఎలా సోకిందో అర్థం కావడానికి చాలా రోజులు పట్టింది. కరోనా వైరస్‌ను గుర్తించేలోగానే ఒకరినుంచి ఒకరికి పాకి, ప్రపంచమంతటా విస్తరించి మానవాళిని చుట్టుముట్టి ప్రాణాలు బలితీసుకుంది.అకస్మాత్తుగా ఊడిపడిన ఈ వైరస్ భరతం పట్టే విధంగా వ్యాక్సిన్ రూపొందించేందుకూ చాలా రోజులే పట్టింది. కరోనా నేర్పిన గుణపాఠాలతో ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైద్య పరిశోధనా సంస్థలు సైతం చెట్టుకొకటి, పుట్టకొకటిగా పుట్టుకొస్తున్న ప్రాణాంతక వైరస్‌లపై అనుక్షణం ఒక కన్నువేసి ఉంచుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వ్యాపిస్తున్న కరోనా వైరస్ వల్ల అంతగా ప్రమాదం లేదంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు కేంద్ర ఆరోగ్య వైద్యశాఖ ఇస్తున్న భరోసాను విశ్వసించవచ్చు. అలాగే, ప్రస్తుతం కరోనా బారినపడినవారు రుచి, వాసన కోల్పోకపోవడం ఊరట కలిగించే విషయం. అలాగని ప్రాథమిక జాగ్రత్తలు పాటించకపోవడం ప్రాణాంతకంగా పరిణమించవచ్చు. వ్యక్తిగత శుభ్రత పాటించడం, ఒకరినుంచి ఒకరు కనీసం ఐదారు అడుగుల దూరం మసలడం, మాస్కు ధరించడం, వీలైనంత వరకూ సామూహిక ప్రయాణాలకు స్వస్తి చెప్పడం వంటి స్వీయ జాగ్రత్తలు పాటించడం అత్యవసరం. దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారికి, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికీ ఈ వైరస్ సోకే ప్రమాదం ఉందంటూ వైద్య నిపుణులు చేస్తున్న హెచ్చరికలు గమనార్హం. గొంతు నొప్పి, దగ్గు, అలసట, జ్వరం వంటి కరోనా ప్రాథమిక లక్షణాలు ఉన్నట్లు గమనిస్తే, వెంటనే వైద్యుల్ని సంప్రదించడం ఉత్తమం. నిర్లక్ష్యం చేస్తే పక్కనున్నవారికి కూడా వైరస్ సోకే ప్రమాదం ఉందన్న సంగతి విస్మరించరాదు. మరోవైపు ప్రభుత్వాలు సైతం కరోనా వైరస్ నివారణకు వినియోగించే మందులతో ఆస్పత్రులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిపుష్టం చేయాలి. కీడెంచి మేలెంచమన్నట్లు ప్రస్తుతానికి బూస్టర్ డోస్‌లు అవసరం లేదని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ చెబుతున్నా, పరిస్థితి చేయి దాటితే వినియోగించేందుకు టీకాలను సిద్ధంగా ఉంచడం మేలు. గతంలో టీకాలు తీసుకోనివారిని గుర్తించి వారికి తక్షణం టీకాలు ఇప్పించేందుకు కార్యాచరణ ఆరంభించాలి. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వ్యాధుల విజృంభణ పెరుగుతుందన్న వాస్తవాన్ని గమనంలో ఉంచుకుని, వైద్య ఆరోగ్య శాఖాధికారులు నడుం బిగించడం శ్రేయస్కరం.



నేటి ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com

## సంపాదకీయం

# ముందస్తు రుతుపవనాలు మేలేనా?

## (విశ్లేషణ)

నైరుతి పవనాలు వేగంగా ప్రవేశించడం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువగానే వర్షపాతం ఉంటుందని, వ్యవసాయ రంగానికి అధిక ప్రయోజనం కలుగుతుందని ఆశిస్తున్నారు. అయితే వ్యవసాయ దిగుబడులు ఒక్క రుతుపవనాలపైనే కాకుండా అనేక అంశాలపై ఆధారపడి ఉంటున్నాయి. వాతావరణ పోకడలో మార్పులు సుదీర్ఘకాల సవాళ్లకు దారితీయవచ్చు. అయితే ఈ సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నెలవారీ బులెటిన్‌లో వెలువడిన పరిశోధన నివేదిక వాతావరణ క్రమ రాహిత్యాలు సాధారణ స్థాయిల నుంచి వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో ఎలా విచలనం కలిగిస్తాయో వెల్లడించింది. వ్యవసాయ ఉత్పత్తులు ముఖ్యంగా కూరగాయల సరఫరాలో ఆటంకాలు ఏర్పడి ధరలు పెరిగే అవకాశం ఉంటుందని నివేదిక అంచనా వేసింది. **2014** ఏప్రిల్ నుంచి **2024** మార్చి వరకు లభించిన డేటా ఉపయోగించి ఆహార ధరల్లో నిలకడ ఉండదని, ముఖ్యంగా ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల ఫలితంగా సరఫరా అస్తవ్యస్తంతో కూరగాయల ధరలు బాగా పెరిగిపోతాయని పేర్కొంది. వర్షపాతం మార్పుల కన్నా ఉష్ణోగ్రతల మార్పులే తీవ్ర ప్రభావం చూపిస్తాయి. వాస్తవ అంచనా ప్రకారం ఒక యూనిట్ ఉష్ణోగ్రత పెరిగితే వెజిటబుల్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) **1.3%** వంతున నెలనెలా పెరిగిపోతుంది. అలాగే వర్షపాతంలో ఒక యూనిట్ పెరిగితే సిపిఐ **1.24** శాతం పెరిగిపోతుంది. **2022** నుంచి ఉష్ణోగ్రతల్లో మార్పులు కూరగాయల ధరలపై తీవ్ర ప్రభావం చూపించాయి. ఉష్ణోగ్రత విఘాతాలు పంటలు పెరిగే కీలక సమయాల్లో తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులు అంతగా నిల్వ ఉండని ఆహార పంటలపై వ్యతిరేక ప్రభావాన్ని చూపించాయని ఈ ఏడాది ఎకనామిక్ సర్వే కూడా స్పష్టం చేసింది. తృణధాన్యాలు, పప్పుధాన్యాలకు భిన్నంగా కూరగాయల దిగుబడుల కాలం తక్కువగా ఉంటుంది. అకస్మాత్తుగా వాతావరణంలో తేడాలు కనిపిస్తే అత్యంత దుర్బల పరిస్థితిని ఎదుర్కొంటాయి. వడగాడ్పులు పెరిగితే అత్యధిక ఉష్ణోగ్రతలతో పంటలకు నీటి ఒత్తిడి పెరిగి దిగుబడులు తగ్గుతాయి. ఈలోగా అకాల వర్షాలు, వరదలు, కోతకు వచ్చే పంటలకు విపరీత నష్టాన్ని కలిగిస్తాయి. సరఫరా వ్యవస్థకు ఆటంకాలు ఎదురై పంటలకు విపరీత నష్టాలు సంభవిస్తుంటాయి. కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్‌కు సంబంధించి ఆహార ఉప పంటలలో కూరగాయల అధిక ధరలు తక్షణం ద్రవ్యోల్బణం అధికస్థాయిలో పెరిగిపోడానికి దారితీస్తుంది. ఉదాహరణకు ఎల్‌నినో సంవత్సరంగా గుర్తింపబడిన **202324** లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదై అస్థిర వర్షపాతం సంభవించింది. దాంతో దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా కూరగాయాల దిగుబడి బాగా తగ్గిపోయింది. అత్యంత అవసరాలైన టొమాటో, ఉల్లి, వెల్లుల్లి ధరల్లో అధిక ద్రవ్యోల్బణం కనిపించింది. పండ్ల దిగుబడి బాగా ఉన్నా తోటల ఉత్పత్తులపై ఈ ప్రభావం పడింది. ప్రపంచం మొత్తంమీద కూరగాయలు, పండ్ల ఉత్పత్తిలో భారత్ రెండోస్థానం వహిస్తోంది. గత కొన్నేళ్లుగా ఉద్యానవనాలు, తోటల దిగుబడులు నిదానంగా పెరుగుతున్నాయి. అయితే వాతావరణ మార్పులతో అకస్మాత్తుగా ఉత్పత్తి దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది. ఇది చివరకు వినియోగదారులను ఆశాభంగం కలిగించడమే కాక, ముఖ్యంగా చిన్నతరహా, సామాన్య రైతుల ఆదాయం కూడా తగ్గిపోతోంది. అసమాన ప్రకృతి స్వభావం వల్లనే ధరల్లో నిలకడ లేకుండా పోతోంది. పరిస్థితులు సాధారణమైనా ధరలు తగ్గడం లేదు. విచ్ఛిన్నమైన సరఫరా గొలుసులు, పంట తర్వాత అధిక నష్టాలు, కోల్డ్ స్టోరేజి సామర్థం తగినంతగా లేకపోవడం ఈ దుర్బలత్వానికి కారణమని చెప్పవచ్చు. అందువల్ల ఈ సమస్యల పరిష్కారానికి అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే పంట రకాలను స్వీకరించవలసి ఉంది. అలాగే అత్యధిక వేడిని, కరువును తట్టుకునే కూరగాయల రకాలను విస్తరింప చేయాలి. ఈ మేరకు అధిక దిగుబడినిచ్చే విత్తనాలపై జాతీయ మిషన్ సహకారం తీసుకోవాలి. తెగుళ్లను తట్టుకునే, వాతావరణ మార్పులను ఎదుర్కొని నిలబడగలిగే అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాల విత్తనాలపై జాతీయ మిషన్ పరిశోధనలు సాగిస్తోంది. దీనివల్ల ఆహార భద్రత లభిస్తుంది.ఈ జాతీయ మిషన్ కోసం **202526** బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రూ. **100** కోట్లు కేటాయించింది. ఈ నేపథ్యంలో ప్రతికూల పరిస్థితులను తట్టుకుని అత్యధిక దిగుబడినిచ్చే వంగడాలను రైతులు స్వీకరించడం ఎంతో అవసరం. దీంతోపాటు మార్కెట్ అనుసంధానం, రవాణా, నిల్వకు తగిన గిడ్డంగులు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్ ఇవన్నీ విస్తృతం చేయాలి. అంతర్జాతీయ స్థాయిలో సేద్యంలో ఇజ్రాయెల్, నెదర్లాండ్స్ వంటి దేశాలు అత్యంత ఆధునిక పద్ధతులను అనుసరిస్తున్నాయి. ఈ దేశాలు అనుసరిస్తున్న గ్రీన్‌హౌస్ కూరగాయల సాగును అమలు చేస్తున్నాయి. ఇటువంటి అత్యంత ఆధునిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. గ్రీన్‌హౌస్ అనేది పండ్లు, కూరగాయలకు రక్షణ కల్పించే గాజు లేదా ప్లాస్టిక్‌తో కూడిన అపారదర్శక బాహ్యకవచం. ఇది మొక్కల పెరుగుదలకు దోహదం చేసే, పర్యావరణ ప్రమాదాలనైనా నియంత్రిం చే రక్షిత ప్రదేశం. క్రిమికీటకాల నుండి, తెగుళ్ల నుండి ఈ గ్రీన్ హౌస్ పద్ధతిలో రక్షణ లభిస్తుంది. అలాగే భారీ వర్షాల నుండి, పెనుగాలుల నుండి కవచంలా గ్రీన్‌హౌస్ సీలింగ్ కాపాడుతుంది. ఇటువంటి ఆధునిక విధానాల వల్ల వాతావరణ ప్రతికూలతలు తేలికవుతాయి. ఏడాది పొడుగునా నికరమైన దిగుబడులు వస్తాయి. చివరకు ధరలు నిలకడగా ఉండి వినియోగదారుల సంక్షేమంతోపాటు రైతుల ఆదాయానికి కూడా భద్రత లభిస్తుంది. వ్యవసాయం లాభసాటిగా సాగాలంటే గ్రీన్‌హౌస్, హైడ్రోపోనిక్, ఆక్వాపోనిక్ వ్యవసాయం వంటి ఆధునిక పద్ధతులను మనదేశంలో అవలంబించడం ఎంతైనా అవసరం.

# అతి త్వరలో పీవోకే ను స్వాధీనం చేసుకుంటాం..
# రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సంచలన వ్యాఖ్యలు




పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్కడి ప్రజలు మనవాళ్లే అని అన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అతి త్వరలో %ూాఖ%ను స్వాధీనం చేసుకుంటామని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని రాజ్‌నాథ్‌సింగ్ పునరుద్ఘాటించారు. %జ××% (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) వార్షిక వ్యాపార సదస్సు-2025 ప్రారంభోత్సవంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా, పీఓకేలో నివసిస్తున్న ప్రజల గురించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. వారు ఏదో ఒక రోజు భారతదేశ ప్రధాన స్రవంతిలోకి ఖచ్చితంగా తిరిగి వస్తారని అన్నారు. అక్కడ చాలా మందికి భారతదేశంతో సంబంధం ఉందని, కానీ కొంతమంది తప్పుదారి పట్టించారన్నారు. పీఓకేలో నివసిస్తున్న మన సోదరుల పరిస్థితి ధైర్య యోధుడు మహారాణా ప్రతాప్ తమ్ముడు శక్తి సింగ్ లాంటిదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. తమ్ముడు విడిపోయిన తర్వాత కూడా అన్నయ్య అతనిపై నమ్మకం ఉంచాడు. అతను తన అన్నయ్య గురించి చెప్పేవాడు, అతను తప్పుడు దారిని వదిలి తనంతట తానుగా సరైన దారిలో వస్తాడన్నారు రాజ్‌నాథ్. భారతదేశం ఎల్లప్పుడూ మంచిని కోరుకుంటుందన్న రాజ్‌నాథ్ సింగ్, మన సొంత భాగం %ూాఖ% తిరిగి వచ్చి నేను భారతదేశం అని, నేను తిరిగి వచ్చానని చెప్పే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. భారతదేశంతో పీఓకే ఏకీకరణ ఈ దేశ సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక శ్రేయస్సుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) ప్రజలు మన సొంతమని, మన కుటుంబంలో భాగమని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" అనే సంకల్పానికి కట్టుబడి ఉన్నామని, భౌగోళికంగా, రాజకీయంగా విడిపోయిన మన సోదరులు ఏదో ఒక రోజు వారి ఆత్మగౌరవంతో, ఆత్మ స్వరంతో స్వచ్ఛందంగా భారతదేశ ప్రధాన స్రవంతిలోకి తిరిగి వస్తారని పూర్తి నమ్మకం ఉందని రాజ్‌నాథ్ సింగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "ఒక రక్షణ మంత్రిగా, భారతదేశం నిరంతరం అభివృద్ధి చెందుతున్న ప్రయాణంలో, దేశ రక్షణ రంగం కూడా మొదటిసారిగా ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని చెప్పడానికి చాలా సంతోషంగా ఉన్నాను. గత దశాబ్దంలో ప్రభుత్వం తీసుకున్న అనేక కార్యక్రమాల కారణంగా, భారతదేశ రక్షణ రంగం కొత్త శిఖరాలకు చేరుకుంది." అని అన్నారు. 10-11 సంవత్సరాల క్రితం మన రక్షణ ఉత్పత్తి రూ. 43,746 కోట్లుగా ఉండగా, నేడు అది రూ. 1,46,000 కోట్ల రికార్డును దాటిందని, ఇందులో ప్రైవేట్ రంగం రూ. 32,000 కోట్లకు పైగా దోహదపడటం గర్వకారణమని ఆయన అన్నారు. దీనితో, 10 సంవత్సరాల క్రితం వెయ్యి కోట్ల రూపాయల కంటే తక్కువగా ఉన్న మన రక్షణ ఎగుమతులు నేడు రికార్డు స్థాయిలో రూ. 23,500 కోట్లకు చేరుకున్నాయని ఆయన అన్నారు. నేడు, ఆయుధాలే కాదు, మన వ్యవస్థలు, ఉప వ్యవస్థలు, భాగాలు, సేవలు కూడా ప్రపంచంలోని 100 కి పైగా దేశాలకు చేరుకుంటున్నాయి. నేడు దేశంలో 16,000 కి పైగా %మీవీజు%లు రక్షణ రంగంతో ముడిపడి ఉన్నాయని రక్షణ మంత్రి అన్నారు. ఈ చిన్న కంపెనీలు వాటి ఉత్పత్తుల సరఫరా గొలుసుకు వెన్నెముకగా మారాయి. ఇవి మన స్వావలంబన ప్రయాణాన్ని బలోపేతం చేయడమే కాకుండా లక్షలాది మందికి ఉపాధిని కూడా అందిస్తున్నాయని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ గురించి ఆయన ప్రస్తావిస్తూ, నేడు మనం కేవలం యుద్ధ విమానాలు లేదా క్షిపణి వ్యవస్థలను తయారు చేయడం మాత్రమే కాదు, న్యూ ఏజ్ వార్‌ఫేర్ టెక్నాలజీకి కూడా సిద్ధమవుతున్నామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో, మన స్వదేశీ వ్యవస్థలు శత్రువు ఏ కవచాన్ని అయినా ఛేదించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని నిరూపించడం ద్వారా ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరిచాయన్నారు. రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్ సమయంలో, మేము మొదట ఉగ్రవాద స్థావరాలను, తరువాత శత్రువుల సైనిక స్థావరాలను, వైమానిక స్థావరాలను ఎలా నాశనం చేశామో చూశారు. మనం ఇంకా చాలా చేయగలిగేవాళ్ళం, కానీ బలం, నిగ్రహం మధ్య సమన్వయానికి ప్రపంచానికి ఒక గొప్ప ఉదాహరణను అందించామని ఆయన అన్నారు. స్వావలంబన అనే పతాకం కింద, నేడు మనం క్లిష్టమైన, సరిహద్దు సాంకేతిక పరిజ్ఞానాలలో కూడా నిరంతరం విజయాలు సాధిస్తున్నాము. %ూా×%, సైబర్ డిఫెన్స్, మానవరహిత వ్యవస్థలు, అంతరిక్ష ఆధారిత భద్రత రంగాలలో భారతదేశం పట్టు ఇప్పుడు ప్రపంచ వేదికపై దృఢంగా స్థిరపడుతోందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

## బంగ్లా-పాక్‌ను విడగొట్టిన ఎయిర్‌బేస్‌ను సిద్ధం చేస్తున్న భారత్.. ఉలిక్కిపడ్డ చైనా, బంగ్లాదేశ్!



పహల్గామ్ ఉగ్రదాడి ఆ తర్వాత ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో భారత్-పాకిస్తాన్ మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలోనే భారత రక్షణ శాఖ సన్నద్ధత వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే ఈశాన్య రాష్ట్రమైన త్రిపురలో ఉన్న చారిత్రాత్మక కైలాషర్ వైమానిక స్థావరాన్ని పునరుద్ధరించాలని భారత ప్రభుత్వం యోచిస్తోంది. బంగ్లాదేశ్ తన లాల్మోనిర్హాట్ వైమానిక స్థావరాన్ని ఆధునిక సైనిక స్థావరంగా మార్చడానికి చైనా సహాయం చేస్తున్నట్లు వార్తలు వస్తున్న తరుణంలో ఈ చర్య తీసుకోవడం గమనార్హం. ఈ వైమానిక స్థావరం భారతదేశానికి వ్యూహాత్మకంగా ముఖ్యమైన సిలిగురి కారిడార్ నుండి కేవలం 20 కిలోమీటర్ల దూరంలో ఉంది. బంగ్లాదేశ్‌తో పెరుగుతున్న సైనిక సహకారంలో భాగంగా లాల్మోనిర్హాట్‌లో చైనా తన ప్రభావాన్ని పెంచుకుంటోందని భారతదేశ వ్యూహాత్మక వర్గాల్లో ఆందోళన పెరుగుతోంది. 'చికెన్ నెక్' అని పిలువబడే సిలిగురి కారిడార్, భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాలను మిగిలిన భారతదేశంతో కలిపే ఏకైక భూ మార్గం. ఈ ప్రాంతంలో ఏ రకమైన విదేశీ సైనిక కార్యకలాపాలనైనా భారతదేశం తన భద్రతకు ప్రత్యక్ష ముప్పుగా పరిగణిస్తుంది. 1971 ఇండో-పాక్ యుద్ధంలో కైలాషహర్ ఎయిర్‌బేస్ భారత వైమానిక దళానికి ముఖ్యమైన పాత్ర పోషించింది. దీన్ని తిరిగి నిర్మించడం వల్ల దాని చారిత్రక ప్రాముఖ్యతను పునరుద్ధరించడమే కాకుండా, ఈ సున్నితమైన ప్రాంతంలో భారతదేశానికి బలమైన సైనిక స్థావరం కూడా లభిస్తుంది.

### భారతదేశానికి కలిగే ప్రయోజనాలు ఏమిటి?

సైనిక మోహరింపు, వేగవంతమైన ప్రతిస్పందన సామర్థ్యం: కైలాషహర్ వైమానిక స్థావరం బంగ్లాదేశ్ సరిహద్దు. సిలిగురి కారిడార్ సమీపంలో భారతదేశానికి వేగవంతమైన సైనిక చర్య, నిఘా, లాజిస్టిక్ మద్దతును అందిస్తుంది.

### చైనా ప్రభావాన్ని తగ్గించడం:

ఈ చర్య చైనాకు స్పష్టమైన సందేశాన్ని పంపుతుంది. ఈ ప్రాంతంలో భారతదేశం తన వ్యూహాత్మక స్థానాన్ని బలహీనపరచడానికి అనుమతించదు.

ఈశాన్య భారతదేశ భద్రత: ఈ వైమానిక స్థావరం ఈ ప్రాంతంలో భారతదేశ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుంది. ఈశాన్య రాష్ట్రాల భద్రతలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

స్థానిక అభివృద్ధి-ఉపాధి: ఈ ప్రాజెక్ట్ త్రిపురలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుంది. తద్వారా ఉపాధి, ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుంది.

### చైనా వ్యూహం ఏమిటి?

బంగ్లాదేశ్‌లోని లాల్మోనిర్హాట్ వైమానిక స్థావరాన్ని చైనా అభివృద్ధి చేయడం దక్షిణాసియాలో దాని 'స్ట్రింగ్ ఆఫ్ పెర్ల్స్' వ్యూహంలో భాగంగా పరిగణిస్తున్నారు. దీని కింద భారతదేశం అంతటా సైనిక, ఆర్థిక ప్రభావాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. అదనంగా, బంగ్లాదేశ్‌కు ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు, నావికా పరికరాలను చైనా అందిస్తోంది. ఇది భారతదేశ ఆందోళనలను మరింత పెంచుతుంది. కైలాషహర్ వైమానిక స్థావరాన్ని భారతదేశం తిరిగి ప్రారంభించడం, బంగ్లాదేశ్‌లో చైనా తన సైనిక స్థావరాన్ని బలోపేతం చేయడం రెండూ సిలిగురి కారిడార్ చుట్టూ పెరుగుతున్న భౌగోళిక రాజకీయ పోటీని ప్రతిబింబిస్తాయి. రాబోయే కాలంలో, ఈ ప్రాంతం భారతదేశం-చైనా, భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాల పరంగా మరింత సున్నితంగా మారవచ్చంటున్నారు నిపుణులు.

# మూడవ ప్రపంచ యుద్ధం ఖచ్చితంగా జరుగుతుంది..
# రష్యా మాజీ ప్రెసిడెంట్ సంచలన వ్యాఖ్యలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను మరోసారి హెచ్చరించారు. పుతిన్ నిప్పుతో చెలగాటం ఆడుతున్నారని ఆయన సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై కొనసాగుతున్న వైమానిక దాడుల తర్వాత ట్రంప్ ఈ ప్రకటన చేశారు. తాను లేకుంటే రష్యాకు చాలా ప్రమాదం జరిగి ఉండేదని ఆయన అన్నారు. ఇదిలావుంటే, ఈ వారం చివరి నాటికి రష్యాపై కొత్త ఆంక్షలు విధించే విషయాన్ని ట్రంప్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఆదివారం(మే 26) విలేకరులతో మాట్లాడిన ట్రంప్, ఆంక్షలను పెంచడం గురించి సంకేతాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పుతిన్‌ను ఓ పిచ్చివాడుగా అభివర్ణించారు.ట్రంప్ ప్రకటనపై రష్యా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత భద్రతా మండలి డిప్యూటీ చైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్ తీవ్రంగా స్పందించారు. తనకు ఒకే ఒక విషయం తెలుసు అని ఆయన అన్నారు. పుతిన్‌ను హెచ్చరిస్తే మరింత ప్రమాదం పొంచి ఉందన్నారు. ట్రంప్ వ్యాఖ్యలు మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీయవచ్చని హెచ్చరించారు. పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు సహాయం చేయడం ఆపకపోతే, ఉక్రెయిన్‌లోని బఫర్ జోన్ పోలాండ్‌కు చేరుకుంటుందని మెద్వెదేవ్ ఒక వీడియోను విడుదల చేశారు. తనను తాను ప్రపంచ శాంతి దూతగా చెప్పుకుంటున్న ట్రంప్‌నకు గట్టి హెచ్చరికగా మెద్వెదేవ్ ట్వీట్ చేస్తూ, "పుతిన్ అనే నిప్పుతో ఆడుకోవడం నిజంగా మంచిది కాదు. ప్రస్తుతం నాకు నిజంగా ఒక విషయం మాత్రం అర్థమవుతోంది.

అది మూడవ ప్రపంచ యుద్ధం. ట్రంప్ దీన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను!" అని ట్వీట్ చేశారు. వాస్తవానికి, ఉక్రెయిన్, రష్యా మధ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గించేలా ట్రంప్ చర్చలు జరిపారు. పుతిన్‌తో రెండు గంటలకు పైగా ఫోన్‌లో మాట్లాడారు. ఉక్రెయిన్, రష్యా చర్చలు వెంటనే ప్రారంభమవుతాయని ట్రంప్ అన్నారు. ట్రంప్ చొరవతో స్పందించిన రష్యా అధ్యక్షుడు పుతిన్.. ఉక్కెయిన్‌తో యుద్ధం ముగించేందుకు సిద్ధమని ప్రకటించారు.

ఇంతోనే మే 24న ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడి చేసింది. రష్యా 9 బాలిస్టిక్ క్షిపణులు, 60 క్రూయిజ్ క్షిపణులు, 298 డ్రోన్లతో కీవ్ పై దాడి చేసింది. ఆ తర్వాత ట్రంప్ పుతిన్‌ను బహిరంగంగా విమర్శించారు. మరోసారి దాడి జరగడంతో పుతిన్‌ను పిచ్చివాడుగా అభివర్ణించాడు డొనాల్డ్ ట్రంప్. ఉక్రెయిన్‌పై రష్యా తన దాడులను కొనసాగిస్తుండగా, కాల్పుల విరమణ చర్చల్లో పాల్గొనాలని అమెరికా అధ్యక్షుడు పదేపదే చేసిన పిలుపులను పట్టించుకోకపోవడంతో, పుతిన్‌పై ట్రంప్‌నకు పెరుగుతున్న నిరాశ మధ్య మరోసారి రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. పుతిన్ "నిప్పుతో ఆటలాడుతున్నారని" ట్రంప్ మండిపడ్డారు. ఆయన జోక్యం లేకుండా రష్యాలో ఇప్పటికే చాలా చెడ్డ విషయాలు జరిగి ఉండేవి అని ట్రంప్ మంగళవారం ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. అయితే, ఆ నిజంగా చెడ్డ విషయాలు ఏమిటో ట్రంప్ పేర్కొనలేదు.

ఆట ముగిసిపోయిందని పుతిన్‌కు గుణపాఠం చెప్పేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ సెనేటర్ చక్ గ్రాస్లీ డిమాండ్ చేశారు. అదే సమయంలో, రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం, డెమొక్రాట్ రిచర్డ్ బ్లూమెంటల్ కూడా రష్యన్ చమురు, గ్యాస్, ముడి పదార్థాలను కొనుగోలు చేస్తున్న దేశాలపై ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హెలికాప్టర్‌ను ఉక్రెయిన్ కూల్చివేసేందుకు ప్రయత్నించిందని రష్యా ఆరోపించింది. రష్యన్ వైమానిక దళం మేజర్ జనరల్ యూరి డాష్కిన్ ప్రకారం, పుతిన్ మే 20న కుర్స్క్‌ను సందర్శించారు. ఈ సమయంలో ఉక్రెయిన్ వైమానిక దళం 46 డ్రోన్లతో పుతిన్ హెలికాప్టర్‌పై దాడి చేసిందని, అయితే అన్ని డ్రోన్‌లను కూల్చివేశామని డాష్కిన్ చెప్పారు. గత ఏడాది ఆగస్టులో ఉక్రేనియన్ సైన్యం ఆకస్మిక దాడి చేసి 1,100 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని స్వాధీనం చేసుకున్న ప్రదేశం కుర్స్క్. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఒక విదేశీ సైన్యం రష్యన్ గడ్డపై దాడి చేయడం ఇదే మొదటిసారి. ఈ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు, ఇప్పుడు ఈ భూమి మళ్ళీ రష్యా నియంత్రణలోకి వచ్చిందని పుతిన్ అన్నారు. ప్రజలు తమ ఇళ్లకు తిరిగి వెళ్లేందుకు వీలుగా ఇక్కడి మందుపాతరలను తొలగించడానికి సైనికులను పంపాలని ఆయన ఆదేశించారు.

నేటి ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com
శనివారం - 31 - మే - 2025

# సినిమా చిత్రం

## ఇంట్రెస్టింగ్ గా 'కేరళ క్రైమ్ ఫైల్స్ -2' ట్రైలర్!




ఓటీటీ వేదిక ఆశ్చర్యపోయే కంటెంట్ తో అలరిస్తునంది. వెబ్ సిరీస్ లు...డాక్యుమెంటరీలతో హాలీవుడ్ సినిమాల్ని మించి తీస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్లు, సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్ లకు మంచి ఆదరణ దక్కుతుంది.

దీంతో ఈ తరహా కంటెంట్ కి నవతంరం మేకర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. గత ఏడాది డిస్నీ హాట్ స్టార్ వేదికగా రిలీజ్ అయిన కేరళ క్రైమ్ పైల్స్ థ్రిల్లర్ ప్రియుల్ని ఓరేంజ్ లో అలరించింది. అహ్మద్ కబీర్ దర్శకత్వంలో రూపొందిన సిరీస్ ఆద్యంతం సరికొత్త అనుభూతిని పంచింది. అజు వర్గీస్, లాల్ , జిన్ షాన్, నివాస్ వాలిక్కును లాంటి నటులతో తమదైన నటనతో థ్రిల్లర్ ప్రియుల్ని అలరించారు. తాజాగా ఇప్పుడా సిరీస్ కు కొనసాగింపు గా – కేరళ క్రైమ్ ఫైల్స్ : ది సెర్చ్ ఫర్ సీపీవో అంబిలి రాజు 2 – సిద్దమైంది. ఈసారి మరో సరికొత్త క్రైమ్ కథాంశంతో రూపొందింది.

తాజాగా ఈ సిరీస్ ట్రైలర్ జియో హాట్ స్టార్ లో రిలీజ్ అయింది. తిరువనతపురం జిల్లాలో ఐదుగురు ఎస్ హెచ్ వోలు వేర్వేరు స్టేషన్లలో 12 మంది సివిల్ పోలీసులు ఈరోజు సస్పెండ్ అయ్యారంటూ ఆసక్తికరంగా ట్రైలర్ మొదలవుతుంది. ఆ పోలీసులు ఎందుకు సస్పెండ్ అయ్యారు? వారంతా ఎవరిని వెతుకు తున్నారు? చివరికి వారు దొరికారా? లేదా? అన్నది కథగా తెలుస్తుంది. ప్రపంచం అంతే సర్. క్రిమినల్స్ మంచిగా ఉండాలని మనం అనుకోకూడదు? అంటూ సంస్పెడ్ అయిన పోలీస్ చెప్పే డైలాగ్ ట్రైలర్ చివర్లో ఆకట్టుకుంటుంది.

మంచికి...చెడుకి జరుగుతోన్న సారాశంగా ట్రైలర్ హైలైట్ అవుతుంది. బీజీఎమ్ ఆసక్తికరంగా ఉంది. కొత్త సిరీస్ లో అదనంగా చాలా కొత్త పాత్రలు కనిపిస్తున్నాయి.

వాటిని ముడిపెట్టిన తీరు రక్తి కట్టిస్తుంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

## హీరోలందరి టార్గెట్ 'జూన్'..ఎవరి దమ్మెంత?

సినిమా రిలీజ్ ల విషయంలో సన్నివేశం ఎలా ఉంటుందంటే? అయితే అతి వృష్టి లేకపోతే అనావృష్టి అన్నట్లే కనిపిస్తుంది. రిలీజ్ అయితే అన్ని సినిమాలు ఒకే సారి రిలీజ్ అవుతాయి. లేదంటే రిలీజ్ లు లేక థియేటర్లన్నీ వెలవెలబోతుంటాయి. ఇప్పటివరకూ థియేటర్ వెళ్లి చూద్దామంటే ఒక్క సరైన సినిమా కూడా కనిపించలేదు. రిలీజ్ లు అన్ని కూడా జూన్ లోనే ఉన్నాయి. సినిమా సినిమా కి వారం గ్యాప్ ఉన్నా? నెలంతా సినిమాలు ఉండటం అన్నది చాలా వరకూ నష్టంగానే ఉంటుంది. రిలీజ్ అనంతరం పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే జనాలంతా కుదిరిన రోజు సినిమా కు వెళ్లే అవకాశం ఉంటుంది. అదే అన్ని సినిమాలు హిట్ టాక్ తెచ్చుకుంటే? ఆ తర్వాత థియేటర్లు సర్దుబాటు కాక ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తలెత్తుంటాయి. హిట్ టాక్ తెచ్చుకున్న సినిమాలకు కలెక్షన్లు తక్కువగా ఉంటున్నాయి అంటే కారణం పోటీ ఉండటం...థియేటర్లు సవ్యంగా సర్దుబాటు కాకపోవడంతోనే అన్నది తెలిసిందే. తాజాగా రేపు భైరవం, షష్టిపూర్తి సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. .

మహేష్ 'ఖలేజా' కూడా రీరిలీజ్ అవుతుంది. ఈ సినిమాకు టికెట్లు బాగానే బుక్ అవుతున్నాయి. 'థగ్ లైఫ్' జూన్ 5న భారీ అంచనా ల మధ్య రిలీజ్ అవుతుంది. వారం రోజుల్లోనే 12న 'హరిహరవీరమల్లు' రిలీజ్ అవుతుంది.ఇది రిలీజ్ అయిందంటే 'థగ్ లైఫ్' కి థియేటర్లు తగ్గిపోతాయి.s ఆ ప్రభావం 'భైరవం' పై కూడా పడుతుంది. ఈ రెండు సినిమాలకు పాజిటివ్ టాక్ వచ్చినా వీరమల్లు కారణంగా కొన్ని మేజర్ థియేటర్లు కోల్పోవల్సి వస్తుంది.

అటుపై మరో వారంలో జూన్ 20న 'కుభేర' రిలీజ్ అవుతుంది. అప్పుడు పరిస్థితి మరింత జఠిలంగా మారుతుంది. ఈసినిమా కూడా భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. అప్పుడు వీరమల్లు కూడా లైన్ క్లియర్ చేయాల్సి ఉంటుంది. ఆపైవారం అంటే జూన్ 27న మంచు విష్ణు 'కన్నప్ప' పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. ఇలా జూన్ లో వరుసగా రిలీజ్ లు ఉండటంతో? థియేటర్ల సర్దుబాటు ఎలా జరుగుతంది? అన్నది ఆసక్తికరంగా మారింది.




## 'రాజాసాబ్' టీజర్ డేట్ ఫిక్సయ్యిందా




ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'రాజాసాబ్' అప్ డేట్ విషయంలో ఎదురు చూసి చూసి అభిమానులు కూడా నీరసించిపోయారు. ఏప్రిల్ లో రిలీజ్ అవుతుందన్న చిత్రం రిలీజ్ కాకపో వడంతో? ఆ సినిమా గురించి మళ్లీ పెద్దగా డిస్కషన్ కూడా జరగలేదు. రిలీజ్ అయినప్పుడే చూసుకుందాం అన్న ధోరణిలో అభిమానులంతా సైలెంట్ అయిపోయారు. చివరికి సన్నివేశం రాజుగారు అన్నట్లు 'గేమ్ ఛేంజర్' రిలీజ్ అయినప్పుడే అవుతుందులే అన్నట్లు మారిపోయింది. అప్పటి నుంచి సినిమా గురించి సోషల్ మీడియాలో కథనాలకు ఫుల్ స్టాప్ పడింది. చివరికి ఈ చిత్రం ఈ ఏడాది కూడా రిలీజ్ కాదని వచ్చే ఏడాదే రిలీజ్ అంటూ కొత్త కథనాలు మొదలయ్యాయి. తాజాగా 'రాజాసాబ్' అభిమానులకు ఓ గుడ్ న్యూస్. ఈ సినిమా టీజర్ జూన్ 6న రిలీజ్ చేస్తున్నట్లు తెలిసింది. దీంతో టీజర్ ఎలా ఉండబోతుంది? అన్న ఆసక్తి అభిమానుల్లో మొదలవ్వడం ఖాయం.

మరి ఈ టీజర్ మారుతి ఎలా సిద్దం చేస్తున్నాడు? అన్నది చూడాలి. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే ప్రభాస్ లుక్...కొన్ని గ్లింప్స్ రిలీజ్ అయ్యాయి. వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. మారుతి కంటెంట్ పై వాటితోనే బజ్ తీసుకొచ్చాడు. కానీ సినిమా డిలే అయ్యే సరికి ఆ బజ్ కూడా తగ్గిపోతుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయిందా? లేదా? అన్నది కూడా సరైన క్లారిటీ లేదు. మేకర్స్ దీనిపై కూడా ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

రిలీజ్ కు కారణం పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యమంటూ మరో కారణం కూడా తెరపైకి వస్తుంది. దీంతో ఏది నిజమో? ఏది అబద్దమో అర్దం కానీ సన్నివేశం ఏర్ప డుతుం ది. మరి టీజర్ రిలీజ్ తో నైనా సినిమాకి సంబంధించి పూర్తి అప్డేట్ ఇస్తారా? అన్నది చూడాలి.

## రెండు క్లైమాక్సులు కన్ఫ్యూజ్ చేయవా?



ఇటీవలే – హౌస్ ఫుల్ – ఫ్రాంఛైజీ నుంచి కొత్త సినిమా ట్రైలర్ విడుదలై బంపర్ హిట్టయింది. ఈ ట్రైలర్ సినిమాపై ఉత్కంఠను పెంచింది. ఒక గంటలోపు ఇది 9 లక్షల వీక్షణలను పొందింది. ఇది 163 నిమిషాల రన్‌టైమ్‌తో హౌస్‌ఫుల్ ఫ్రాంచైజీలో సుదీర్ఘ నిడివి ఉన్న చిత్రమని తెలుస్తోంది.

జూన్ 6న సినిమా రిలీజ్ కానుండగా, ఈ సస్పెన్స్ మిస్టరీ, కామెడీ డ్రామా సినిమాకి రెండు క్లైమాక్సులు ఉంటాయని తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఇందులో చివరి వరకూ హంతకుడు ఎవరు? అనేది ఎవరికీ తెలీదట. ఇలాంటి సస్పెన్స్ ఇంతకుమునుపు ఎన్నడూ ప్రేక్షకులు అనుభవించి ఉండరు అని చెబుతున్నారు. ఇందులో అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్ ,అభిషేక్ బచ్చన్ తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమాని హౌస్‌ఫుల్ 5 , హౌస్‌ఫుల్ 5... అనే రెండు పేర్లతో రిలీజ్ చేస్తారట. ఈ చిత్రానికి రెండు క్లైమాక్సులు ఉన్న విషయాన్ని సాజిద్ నడియాడ్ వాలా స్వయంగా రివీల్ చేయడం ఆసక్తిని పెంచింది. ఒక రకంగా రెండు క్లైమాక్సులు అనే కాన్సెప్ట్ నిజంగా ఆశ్చర్యం కలిగించేది. మిస్టరీ థ్రిల్లర్ హాలీవుడ్ రేంజులో ప్రేక్షకుల్ని కుర్చీ అంచుకు కట్టిపడేస్తుందని చెబుతున్నారు. అయితే రెండు క్లైమాక్సులు దేనికి? అంటే...

కచ్చితంగా దక్షిణాది ప్రేక్షకుల్ని దృష్టిలో ఉంచుకుని క్లైమాక్స్ కి రెండో ఆప్షన్ ఇచ్చారా? అన్న చర్చా సాగుతోంది. ప్రేక్షకుల అభిరుచి మేరకే మేకర్స్ తెలివిగా ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చు. మరో ఐదారు రోజులు ఆగితే దీనిపై థియేటర్లలోనే ఆడియెన్ కి క్లారిటీ వచ్చేస్తుంది. వెయిట్ అండ్ సీ..

## జాకీచాన్-శింబు కాంబినేషన్ ఊహించారా?





ఇటీవలే ముంబై వచ్చిన జాకీ చాన్ బాలీవుడ్ లో పూర్తిస్థాయిలో ఓ సినిమా చేయాలని ఉందని ఓపెన్ అయిన సంగతి తెలిసిందే. అయితే ఛాన్స్ బాలీవుడ్ లో రాలేదు కానీ మాలీవుడ్ లో మాత్రం వచ్చినట్లు కనిపిస్తుంది. జాకీ చాన్ – శింబు హీరోలుగా మాలీవుడ్ లో ఓ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది.

దీనికి జ్యూడ్ అంథోనీ జోసెఫ్ దర్వకత్వం వహిస్తున్నాడు. ఇందులో ఓ కీలక పాత్రలో కంప్లీట్ స్టార్ మోహన్ లాల్ పోషిస్తున్నట్లు సమాచారం. ఆ సంగతి పక్కన బెడితే అనూహ్యంగా ఈ కాంబినేషన్ తెరపైకి రావడం నెట్టింట సంచలనంగా మారింది. భారతీయ చిత్రాల్లో నటించాలని ఉందని జాకీచాన్ చాలా సందర్భాల్లో ఇండియా వచ్చినప్పుడు చెప్పారు. కానీ సీరియస్ గా ఆయన ముంబైలో ఉండి ప్రయత్నాలు చేసింది లేదు. అయితే కొన్ని ఒకటి రెండు చిత్రాల కోసం జాకీచాన్ బాలీవుడ్ నిర్మాణ సంస్థల భాగస్వామ్యంలో చేసారు. కానీ అవి పెద్దగా ఆడలేదు.

ఆ తర్వాత ఆయన భారతీయ చిత్రాలపై దృష్టి పెట్టలేదు. తాజాగా కరాటే కిడ్ లెజెండ్స్ ప్రచారంలో భాగంగా హిందీ సినిమా ప్రస్తావన తీసుకొచ్చారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియాలో రిలీజ్ చేస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళం, ఇంగ్లీష్ లో రిలీజ్ అవుతుంది. జాకీచాన్ అంటే భారత్ లో అన్ని భాషలకు సుపరిచితుడే.

విదేశీ నటుడైనా? గ్రామాల్లోనూ జాకీ చాన్ అంటే ప్రత్యేకమైన గుర్తింపు. అలాంటి నటుడితో శింబు కలవడం అన్నది ఆసక్తికరం. శింబు కెరీర్ విషయంలో సరైన అవకాశాలు ఇప్ప డిప్పుడే అందుకుంటున్నాడు. థగ్ లైఫ్ లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా తర్వాత శింబు ఇమేజ్ రెట్టింపు అవుతుంది అనే అంచనాలున్నాయి. ఇంతలోనే జాకీఛాన్ తో సినిమా శింబు సినిమా అనే ప్రచారం పీక్స్ కు చేరుతుంది.

## అందాల రష్మిక.. చీర ఎవరిచ్చారు? పిక్స్ ఎవరు తీశారు?



హీరోయిన్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తున్న విషయం తెలిసిందే. రకరకాల ఔట్ ఫిట్స్ లో ఫోటోలు దిగి సందడి చేస్తుంటారు. అటు ట్రెడిషనల్.. ఇటు మోడ్రన్ గా అలరిస్తుంటారు. రీసెంట్ గా ఆనంద్ దేవరకొండ సినిమా లాంచ్ ఈవెంట్ కు పసుపు, ఎరుపు, ఆరెంజ్ కలర్స్ ఉన్న చీరలో అటెండ్ అయ్యారు. ఆ తర్వాత అదే చీరతో దిగిన పిక్స్ ను షేర్ చేశారు రష్మిక. రకరకాల పోజులు ఇచ్చారు. అదే సమయంలో ఆమె ఇచ్చిన క్యాప్షన్ హాట్ టాపిక్ గా మారింది. "ఈ పిక్స్ లో నాకు ఇచ్చినవి, విలువైనవి అన్నీ ఉన్నాయి. ఇష్టమైన 3 రంగుల చీర, అది ఇచ్చిన స్పెషల్ లేడీ, ఫోటో తీసిన వ్యక్తి, ఇష్టమైన ప్లేస్ అన్నీ ఉన్నాయి" అని క్యాప్షన్ ఇచ్చారు. దీంతో ఇంకేముంది.. రష్మిక పిక్స్ తో మరోసారి ఆమె లవ్ మ్యాటర్ పై చర్చ ఊపందుకుంది. ఎందుకంటే విజయ్ దేవరకొండతో ఆమె ప్రేమలో ఉన్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటి



వరకు ఇద్దరిలో ఎవరూ దానికి అంగీకరించలేదు. ఫ్రెండ్స్ అనే చెబుతుంటారు. అయినా అంతా లవర్స్ అని ఫిక్సయ్యారు. అందుకు అనేక కారణాలు ఉన్నాయి. అదే సమయంలో రీసెంట్ గా రష్మిక.. సోఫాపై కూర్చుని పిక్స్ దిగారు. అదే ప్లేస్ లో ఇప్పటికే విజయ్, రష్మిక, దర్శకుడు పరశు రామ్ దిగిన పాత పిక్ వైరల్ గా మారింది. దీంతో రష్మిక.. విజయ్ ఇంట్లోనే పిక్స్ తీసుకున్నారని క్లియర్ గా తెలుస్తోంది. అంతే కాదు ఆయనే తీసి ఉంటారని నెటిజన్లు చెబుతున్నారు. ఆ చీర కూడా విజయ్ మదర్ ఇచ్చి ఉంటారని అనుమాన పడుతున్నారు. వారిద్దరూ ప్రేమలో ఉండటం నిజమేనని అంటున్నారు. ఇంకెప్పుడూ చెబుతారని క్వశ్చన్ చేస్తున్నారు. ఇప్పటికే లేటైంది.. చెప్పండి అని అడుగుతున్నారు. మొత్తానికి రష్మిక పోస్ట్ చేసిన పిక్స్ అండ్ క్యాప్షన్ మరోసారి లవ్ కహానీ కోసం మాట్లాడేలా చేశాయని చెప్పాలి. కాగా, విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న.. ఫస్ట్ టైమ్ గీతా గోవిందం మూవీలో నటించారు. అప్పట్లో ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. వారిద్దరి మధ్య కెమిస్ట్రీ వర్కౌట్ అయింది. ఆ తర్వాత డియర్ కామ్రేడ్ మూవీ కోసం మరోసారి జతకట్టారు. అలా వారి కాంబినేషన్ కు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉంది. వారంతా రీల్ కపుల్.. రియల్ కపుల్ గా మారాలని కోరుకుంటున్నారు. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,epaper. www.prabhatha suryaa.com. Email. Prabhata surya @gmail.com.Rni TGTEL/25/A0784.